నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం
13-2-2024
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం




# నేడు సీఎం రాక



విశాఖపట్నం, ఫిబ్రవరి 9 మేజర్‌న్యూస్:మహా క్రీడా సంబరం 'ఆడుదాం ఆంధ్రా' పోటీల ముగింపు వేడుకలకు సర్వం సిద్ధమైంది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఫైనల్ మ్యాచ్‌లు మంగళవారంతో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖకు రానున్నారు. ఆడుదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు ఆయన బహుమతులు అందజేయనున్నారు.కాగా సీఎం జగన్.. రేపు(మంగళవారం) సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ పీఎం పాలెం వైఎస్సార్ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ ఫైనల్ మ్యాచ్ వీక్షిస్తారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి జగన్ ప్రసంగిస్తారు. ఆ తర్వాత విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తారు. కార్యక్రమం అనంతరం బయలుదేరి రాత్రికి తాడేపల్లి చేరుకుంటారు.

**చివరి రోజు తలపడనున్న జట్లు ఇవే..**

మహిళా క్రికెట్: తొలి సెమీస్‌లో పల్నాడు జట్టుపై ఎన్టీఆర్ జిల్లా జట్టు విజయం సాధించి ఫైనల్స్‌కు చేరింది. మూడో స్థానం కోసం సోమవారం జరిగే పోటీలో పల్నాడు జట్టు ఆడనుంది. టోర్నీ 19వ మ్యాచ్‌గా రెండో సెమీస్ తూర్పు గోదావరి, తిరుపతి జట్ల మధ్య సోమవారం జరగనుంది. గెలిచిన జట్టు ఫైనల్స్‌ులో ఎన్టీఆర్ జిల్లా జట్టుతో ఆడనుంది. ఓడిన జట్టు మూడోస్థానం కోసం పల్నాడు జిల్లా జట్టుతో తలపడుతుంది.

**పురుష క్రికెట్:**

ఏలూరు, తూర్పుగోదావరి జట్లు ఇప్పటికే సెమీస్ చేరుకోగా.. క్వార్టర్ ఫైనల్స్‌లో గుంటూరుతో వైఎస్సార్ కడప, అనంతపురంతో ఎన్టీఆర్ జట్టు తలపడనున్నాయి. ఇందులో విజయం సాధించిన జట్లు సెమీస్‌కు అర్హత సాధించనున్నాయి. సెమీస్‌లో గెలిచిన జట్లు ఫైనల్ ఆడతాయి. మహిళా బ్యాడ్మింటన్: సెమీస్‌లో కర్నూలుతో బాపట్ల జట్టు తలపడనుండగా.. ఇప్పటికే పశ్చిముగోదావరి జట్టు సెమీస్‌కు చేరుకుంది.

**పురుష బ్యాడ్మింటన్:**

సెమీస్‌లో తిరుపతితో వైయస్సార్ కడప జట్టు, ఏలూరుతో పల్నాడు జట్టు తలపడనున్నాయి. గెలిచిన జట్లు ఫైనల్స్ ఆడనుండగా మిగతా 2లో

### ఉత్తర నియోజకవర్గంలో
## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సీఈవో



**విశాఖపట్నం, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:** విశాఖపట్టణంలోని ఉత్తర నియోజకవర్గం పరిధిలో పలు పోలింగ్ స్టేషన్లను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. ఏఆర్వోల శిక్షణ కార్యక్రమం నిమిత్తం సోమ వారం విశాఖపట్టణం విచ్చేసిన ఆయన జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లిఖార్జునతో కలిసి ఉత్తర నియోజవర్గ పరిధిలోని వసంతబాల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఆరా తీశారు. అన్ని చోట్లా వికలాంగులు సులభంగా కేంద్రం మిగతా 2లో

# తాడేపల్లి కొంప బద్దలు కొట్టండి!

## శ్రీకాకుళం సభలో యువనేత నారాలోకేష్





**శ్రీకాకుళం ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:**ఉత్తరాంధ్ర అంటే విప్లవం, తాడేపల్లి కొంప బద్దలయ్యే రోజు దగ్గర్లోనే ఉంది, సిక్కోలు సింహాల్లా ఇక్కడ జనం కన్పిస్తున్నారు.ఈ పవిత్ర నేలపై శంఖారావం ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఎత్తిన పసుపుజెండా దించకుండా పోరాడుతున్న టిడిపి కార్యకర్తలకు శిరసు వంచి పాదాభివందనం తెలియజేస్తున్నా.జగన్ పని అయిపోయింది, ఎన్నికలకు మందుకు 25కి 25 గెలిపించండి అన్నారు, 31మంది ఎంపిలను ఇస్తే ఒక్కసారైనా ప్రత్యేక హెూదా గురించి అడిగారు. కేసులమాఫీ కోసమే డిల్లీలో తమను తాకట్టుపెట్టారని ఆ పార్టీ ఎంపిలు అంటూ బైబై జగన్ అంటున్నారు. 2నెలల్లో ఎన్నికలు వస్తున్నాయి, మనం కూడా బైబై జగన్ అని చెప్పాలి.జగన్ ప్రపంచంలో లేని ఎమ్మెల్యేల బదిలీ పథకాన్ని తెచ్చారు. మన ఇంటిచెత్త పక్కింట్లో వేస్తే బంగారం అవుతుందా?ఉత్తరాంధ్ర ఊపే వేరు. ఉత్తరాంధ్ర అంటే విప్లవం... ఇప్పుడు ఆ విప్లవం మొదలైంది. తాడేపల్లి కొంప గేట్లు బద్ధలయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.సిక్కోలులో నాకు ఈ రోజు అందరూ సింహాల్లా కనిపిస్తున్నారు.గరిమెళ్ల సత్యనారాయణ, సర్దార్ గౌతు లచ్చన్న, ఎర్రన్నాయుడు పుట్టిన గడ్డ ఇది.అరసవిల్లి సూర్యదేవాలయం ఉన్న పుణ్యభూమి ఈ శ్రీకాకుళం భూమి. ఇంత పవిత్రమైన భూమిపై ఇక్కడ నేను మాట్లాడటం నా అదృష్టంగా భావిస్తున్నాను.పార్టీకి నాడు, నేడు ఎప్పుడూ అండగా నిలబడింది కార్యకర్తలు, వారిని గుండెల్లో పెట్టుకొని చూసుకునే బాధ్యత నాది.జగన్ రెడ్డి పని అయిపోయింది. ఈ మాట వారి సొంత పార్టీ ఎంపీలే చెబుతున్నారు. 25కి 25 మంది ఎంపీలను గెలిపిస్తే హెూదా తీసుకువస్తామన్నారు, ప్రధానిని ఏనాడైనా హెూదా గురించి అడిగారా?31 మంది ఎంపిలను ఇస్తే కేసుల మాఫీ కోసం రాష్ట్ర ప్రయోజనాలను ఢిల్లీలో తాకట్టు పెట్టారు .సొంత పార్టీ ఎంపీలే జగన్ రెడ్డి బైబై అంటున్నారు. వారంలో సీపీఎస్ రద్దు అన్నారు. నాలుగేళ్ల 10 మిగతా 2లో



## నిమ్మకు నిరెత్తని
# వాణిజ్య పన్నుల శాఖ ?

### అమ్ముక్కున్నోడికి అమ్ముకున్నంత. అడిగేవాడేవడు రా!
### అక్రమార్జనే ధ్యేయంగా వ్యాపారాలు.. వే బిల్లులు లేకుండానే రవాణా, అమ్మకాలు...




**అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నూతనంగా ఏర్పడిన అనకాపల్లి జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖ నిద్రావస్థలో ఉందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. గడచిన రెండేళ్లలో ఒక్కసారి కూడా వాహన తనిఖీలు చేసిన పాపాన పోలేదట. అంటే వే బిల్లులు లేకుండా ఎటువంటి సరుకు రవాణా జరగడం లేదా? లేక సీవీటి (చెక్ ఆఫ్ వెహికల్ అండ్ ట్రాఫిక్) చేయడానికి అధికారులకు ఖాళీ లేదా? లేక వాణిజ్య పన్నుల శాఖలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా?. దేశంలో జరుగుతున్న వివిధ వ్యాపారాలు, పలు రకాల సేవలను సైతం జీఎస్టి పరిధిలోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం 1 ఏప్రిల్ 2010న ఆదేశాలు జారీచేసింది. అప్పటి నుంచి ఆయా వ్యాపార వ్యవహారాలను బట్టి రాష్ట్రంలోని పన్నుల శాఖ కార్యాలయాల్లో జీఎస్టి చెల్లిస్తూ ఉండేవారు ఉమ్మడి జిల్లా వ్యాపారులు. అయితే ఇటీవల అనకాపల్లి ప్రత్యేక జిల్లాగా ఏర్పడడంతో అనకాపల్లి శాఖ కార్యాలయాన్ని జిల్లా కార్యాలయంగా మార్చారు. అలాగే అత్చ్యుతాపురంలోని ఒక వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతేనా ఆయా శాఖల కార్యాలయాలకు అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, జీఎస్టీఓ లను కూడా నియమించారు. కానీ వ్యాపారుల నుంచి పన్నులు వసూళ్లలో మాత్రం నాటి నుంచి మిగతా 2లో

### కేంద్ర ప్రభుత్వంలో లక్షమంది
## యువత భాగస్వామ్యం కావడం శుభపరిణామం

**భారత్‌లో వికసిత భారత్ కనిపిస్తోంది**

**విశాఖ రోజ్‌గారి మేళాలో కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వంలో లక్షమంది యువత రోజ్‌గారి మేళా ద్వారా సోమవారం భాగస్వామ్యం కావడం శుభపరిణామమని స్కిల్ డెవలెప్‌మెంట్ విభాగ కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కొనియాడారు. రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహ రావుతో కలిసి ఆయన సోమవారం పోర్టు సాగరమాల కల్యాణ మండపంలో రోజ్‌గారి మేళా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ మాట్లాడుతూ భారత్ అన్ని రంగాల్లోనూ మిగతా 2లో



## ఎన్‌డీపీఎస్ కేసులపై త్వరలో సమీక్ష

**విశాఖ రేంజి డీఐజీగా విశాల్ గున్నీ బాధ్యతల స్వీకరణ**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:** గంజాయి నియంత్రణకు సంబంధించి ఎన్‌డీపీఎస్ కేసులపై దృష్టి సారిస్తామని విశాఖ రేంజి డీఐజీ విశాల్ గున్నీ స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా గంజాయి సాగు, విస్తరణ, అక్రమ రవాణాపై ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, ఏపీలో ముఖ్యంగా ఆంధ్ర%--%ఒడిశా సరిహద్దులో గంజాయి కార్యకలాపాల్ని అంతం చేస్తామన్నారు. సోమవారం ఆయన ఐజీ హరికృష్ణ నుంచి క్యాంపు కార్యాలయంలో డీఐజీగాత గున్నీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గున్నీ మీడియా మాట్లాడుతూ తరచూ రేంజి పరిధిలోని జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. శాంతి, భద్రతల విషయంలో మిగతా 2లో






## రిజిష్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలి

**పెండింగ్ దరఖాస్తులపై దృష్టి పెట్టండి**

**ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి**

**జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్**



**విజయనగరం బ్యూరో, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:**నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం క్రింద ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిష్ట్రేషన్లను త్వరగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశించారు. ఎన్‌పిఐ రిజిష్ట్రేషన్లు, కేస్ట్ సర్వే, ఆడుదాం ఆంధ్రా యుసిల సమర్పణ, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, యాప్ డౌన్‌లోడ్, రీసర్వే, స్టోన్ ప్లాంటేషన్, గృహనిర్మాణం తదితర అంశాలపై వివిధ మండలాల ప్రగతిని సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, ఎన్‌పిఐ రిజిష్ట్రేషన్ల ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని, సర్వర్ సమస్యలు రాకుండా ఉదయాన్నే రిజిష్ట్రేషన్లు నిర్వహించాలని సూచించారు. సచివాలయాలు లేని చిన్నచిన్న గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు ద్వారా రిజిష్టరేషన్లు చేయించాలన్నారు. రీ సర్వే కి సంబంధించి తాశిల్దార్లు తమకు వచ్చిన దరఖాస్తులను ఒక్కరోజులోనే క్లియర్ చేయాలన్నారు. సర్వే రాళ్లు పాతే ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఓటర్ల జాబితాలో మిగతా 2లో

## ఓటర్‌గా నమోదు చేసుకోండి

**- పొరపాట్లు ఉన్నా సరి దిద్దుకోండి**

**- ఎన్నికల్లో ఓటర్ గా హక్కు వినియోగించు కొండి**

**- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ఏ.మల్లిఖార్జున**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:** ఓటర్ గా నమోదు చేసుకోని వారు ఇప్పుడైనా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిడాక్టర్ ఏ.మల్లిఖార్జున తెలిపారు. ఓటర్ లు గా నమోదు చేసుకోవడం లో ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నా సవరంచు కావచ్చని ఆయన సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారికె. మోహన్ కుమార్ తో కలసి విడుల చేసిన ప్రకటనలో కలెక్టర్ మల్లికార్జునపలు అంశాలు ప్రస్తావించారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 షెడ్యూల్‌ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ జనవరి 22వ తేదీన జర్గిందన్నారు. ఇంకా ఎవరి గురించైనా ఓటరు జాబితాలో వుండిప్రస్తుతం ప్రచురించబడిన ఓటరు జాబితాలో కనిపించక పోతే ఓటరు హెల్ప్ లైన్ నందు కానిలేదా ఓటేర్స్ ఈసియై.జీఓవి.ఇన్ నందు కాని నమోదు చేసుకోవాలన్నారు. ఓటరుగుర్తింపు కార్డు నెంబరుతో గానిఓటరు జాబితా లో పేరు చేర్చుకొన్న సమయంలో నమోదు చేసిన మొబైల్ నెంబర్ తో గానిలేదా వారి వివరాలతో గాని పరిశీలించుకొని వారి పేరు ఏ పోలింగ్ కేంద్రంలో కూడా నమోదు కాలేదని నిర్ధారించుకొన్న తరువాత మాత్రమే ఫారం-6 నందు కొత్త ఓటరుగానమోదు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఓటరు యొక్క పేరు వారి నివాస ప్రదేశంలో కాక వేరొక ప్రదేశంలో నమోదుకాబడినట్లు తనిఖీలో తెలిస్తే ఓటరు ప్రస్తుతం నివాసం వున్నప్రదేశంలో నమోదు చేసుకొనేందుకు ఫోరం-6 ఉపయోగించుటకు బదులుగా ఫారం-8 నందుదరఖాస్తు చేసుకోవాలన్నరు. (వారు ప్రస్తుత నివాస ప్రదేశంనకు ఓటు మార్చుకొనుటకు)నామినేషన్లు దాఖలు చేసే చివరి తేదీకి 10 రోజుల ముందు నాటి మిగతా 2లో




# తాడేపల్లి కొంప బద్దలుకొట్టండి

(మొదటి పేజీ తరువాయి)

నెలలు గడిచిపోయాయి. ఉద్యోగులు బైబై అంటున్నారు, మరోవైపు సొంత ఎమ్మెల్యేలే వైసీపీని వీడి పారిపోతున్నారు.జగన్ రెడ్డి కొత్త స్కీమ్ తీసుకువచ్చారు. అదే ఎమ్మెల్యేల బదిలీ పథకం, మన ఇంటి చెత్త పక్కన ఇంట్లో వేస్తే బంగారం అవుతుందా? పక్క నియోజకవర్గంలో చెల్లని వైసీపీ ఎమ్మెల్యే మన నియోజకవర్గంలో చెల్లుతారా?బాబాయిని చంపింది ఎవరు? జగన్ రెడ్డి కాదా? జగనాసుర రక్త చరిత్ర కాదా?ఎన్నికల ముందు కోడికత్తి డ్రామా ఆడి మనపై నెట్టారు. వివేకానంద రెడ్డి హత్యచేయించి మనపై నెట్టారు. వివేకానంద హత్య కేసులో వైఎస్ అవినాష్ నిందితుడిగా ఉన్నాడు, రేపోమాపో జగన్ పేరు కూడా చార్జిషీటులోకి రాబోతోంది.జగన్ అన్నం తినడం మానేసి ఇసుక తినడమే పనిగా పెట్టుకున్నారు, ట్రాక్టర్ ఇసుక 5వేలకు పెరిగిపోయింది. పందికొక్కుల్లా ఇసుక తింటున్నారు, రోజుకు 3 కోట్లు, ఏడాదికి 1080 కోట్లు, ఐదేళ్లలో 5,400 కోట్లు ఇసుకలో దోచేస్తున్నారు.రెండు నెలలు ఓపిక పట్టండి. టీడీపీ-జనసేన ప్రభుత్వం వచ్చాక ఇసుక ధరలు తగ్గిస్తాం.జగన్ రెడ్డి కట్టింగ్, ఫిట్టింగ్ మాస్టర్. బ్లూ బటన్ తో రూ.10 ఇచ్చి, రెడ్ బటన్ తో వంద నొక్కేస్తున్నారు.కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు, బస్ ఛార్జీలు 3 సార్లు పెంచారు, చెత్తపైనా పన్ను వేశారు. రేపు పీల్చే గాలిపైనా పన్ను వేస్తారు.జగన్ గొప్ప కటింగ్ మాస్టర్ కూడా. అన్న క్యాంటీన్లు కట్, ప్రమాద బీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కేరీల్స్ కట్, 6 లక్షల వృద్ధులకు రావాల్సిన పెన్షన్ కట్, డ్రిప్ ఇరిగేషన్, చంద్రన్న బీమా వంటి 100 సంక్షేమ కార్యక్రమాలను జగన్ రెడ్డి రద్దు చేశారు.ఏపీకి సంక్షేమం పరిచయం చేసిన వ్యక్తి స్వర్గీయ అన్న ఎన్టీఆర్.కేజీ రూ.2కే బియ్యం అందించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. చంద్ర బాబు గారు ఉచితంగా దీపం కనెక్షన్లు ఇచ్చారు, డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేశారు. చంద్రన్న బీమా, అన్న క్యాంటీన్లు, పెళ్లి కానుక, విదేశీ విద్య వంటి వంద కార్యక్రమాలు తీసుకు వచ్చారుప్రజల కష్టాలు తీర్చేందుకే చంద్రబాబు, పవన్ కలిసి సూపర్ సిక్స్ ప్రకటించారు. వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యో గాలు ఇస్తాం. అప్పటివరకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1500 ఇస్తాం. ఐదేళ్లలో రూ.90వేలు ఇస్తాం. ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తాం.ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పాఠశాలలకు వెళ్లే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ముగ్గురుంటే రూ.45వేలు వస్తాయి. రైతులకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సాయం చేస్తాం.ఉత్తరాంధ్రకు పట్టిన శని జగన్. మూడు రాజధానులతో మూడు ముక్కలాట ఆడుతున్నారు.ఉత్తరాంధ్రలో ఒక్క పరిశ్రమ తీసుకురాలేదు. రూ.500 కోట్లతో విశాఖలో ప్యాలెస్ కట్టుకున్నారు. రైల్వే జోన్ కు అవసరమైన భూమి కూడా కేటాయించలేదు.మూతపడిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని చెప్పి మాట తప్పారు.విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు. స్టీల్ ప్లాంట్ ను జగగన్ ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారు.టీడీపీ అధికారంలోకి వస్తే స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటుపరం కానీయం, అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి కాపాడతాం.ఉత్తరాంధ్రను వైవీ సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి పందికొక్కుల్లా మెక్కేస్తున్నారు. రెండు నెలల్లో మేం వస్తున్నాం, తిన్నదంతా కక్కిస్తాం.రామతీర్థంలో శ్రీరాముడు తల నరికిన వారి చూకీ ఇప్పటివరకు రాలేదు. టీడీపీ అధికారంలోకి వస్తే నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తాం.వంశధార, తోటపల్లితో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేస్తాం. ఉత్తరాంధ్రను అభివృద్ధిని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసిన పార్టీ టిడిపి. శ్రీకాకుళం నియోజకవర్గంలో 1200 కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. రోడ్లు, నీళ్లు, టిడ్కో ఇళ్లు, పాఠశాలలు కట్టించాం.టిడిపి-జనసేన కార్యకర్తలు రాబోయే రెండు నెలల పాటు ప్రజల్లోకి వెళ్లి వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి.శ్రీకాకుళం జిల్లాకు జగన్ రెడ్డి 60 హామీలు ఇచ్చారు.పెండింగ్ లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పారు.కనీసం ఒక్క ప్రాజెక్టు పూర్తిచేయలేదు.వంశధార, తోటపల్లి ప్రాజెక్టు పనులు పూర్తిచేస్తామన్నారు. నాగావళి కరకట్ట పనులు కూడా స్పీడ్ చేస్తామన్నారు. అక్కడ కనీసం తట్టమట్టి వేయలేదు. ఉత్తరాంధ్రను అభివృద్ధిని చేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.రోడ్లు, బ్రిడ్జిలు, ఆసుపత్రులు, ఉద్దానంలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుచేసిన పార్టీ తెలుగుదేశం పార్టీ.2014-19 మధ్య శ్రీకాకుళం నియోజకవర్గంలో రూ.1,200 కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.ఆసుపత్రులు, స్కూల్ భవనాలు, కాలేజులు, బీసీలకు గురుకుల పాఠశాలలు, రోడ్లు, నీఌటిడ్కో ఇళ్లు కట్టించాం.అయినా 2019లో ఎందుకు ఓడిపోయామో ప్రతి కార్యకర్త ఆలోచించాలి.చేసిన మంచిని మనం చెప్పుకోలేకపోయాం. ధీమాతో ముందుకెళ్లాం.అందరం రెండు నెలల పాటు ప్రజల్లోకి వెళ్లి కష్టపడాలి. శ్రీకాకుళం నియోజకవర్గానికి ధర్మాన ప్రసాదరావు ఎమ్మెల్యేగా, మంత్రిగా కూడా ఉన్నారు.ఆయన్ను సూటిగా ప్రశ్నిస్తున్నా, మీ కొడుకు ఇసుక దోపిడీ తప్ప నియోజకవర్గానికి చేసింది ఏమిటి?మేం ఏం అభివృద్ధి చేశామో వైట్ పేపర్ రిలీజ్ చేస్తాం, మీరు రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారా? టైం, డేట్ చెప్పండి.. బహిరంగం చర్చకు సిద్ధం.మేం ఎమ్మెల్యేగా ఉంటేనే ఇన్ని చేశాం, మంత్రి ఉంటే నియోజకవర్గ రూపురేఖలు మారాలి కదా. కనీసం రోడ్లపై గుంతలు పూడ్చలేదు. సావిత్రిపురం దగ్గర 23 ఎకరాలు మంత్రి, ఆయన కుటుంబ సభ్యులు కలిపి కొట్టేశారు. 2024లో టీడీపీని గెలిపిస్తే అనంతలో కియా మాదిరిగా ఇక్కడ పరిశ్రమలు తీసుకువస్తాం.ఉత్తరాంధ్రలో సెజ్ ఏర్పాటుచేస్తాం. ఎక్కడ చూసినా సిక్కోలు వాసులే పనిచేస్తారు. సిక్కోలు అంటే కష్టపడే మనుషులు. అమరావతి, హైదరాబాద్ లో ఎక్కడ చూసినా పనిచేసేది సిక్కోలు వాసులు. మేం వస్తే ఈ ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం.నేను ఐటీ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు శ్రీకాకుళంలో ఐటీ పరిశ్రమ ఏర్పాటుకు కృషిచేశాం. భూమి కూడా కేటాయించాం. కోడిగుడ్డు మంత్రి ఒక్కసారి కూడా వారితో మాట్లాడలేదు. ఆర్మీలో, మిలటరీలో పెద్ద ఎత్తున సిక్కోలు వాసులు ఉంటారు. బాగా కష్టపడతారు. నేను ఢిల్లీ వెళితే ఢిల్లీలో అక్కడ బాడీగార్డులంతా సిక్కోలు వాసులే. ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేయాలని కోరారు.

టీడీపీ అధికారంలోకి వస్తే ఎక్స్ ఆర్మీ వాళ్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటుచేస్తాం. పసుపు జెండాను చూస్తేనే ఉత్తేజం. మన పార్టీయే యూనివర్సిటీ. తెలంగాణలో ఇద్దరు ముఖ్యమంత్రులు తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే. దేశంలో కార్యకర్తల పార్టీ అంటే గుర్తొచ్చేది టీడీపీ. 2014లో కార్యకర్తల సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటుచేశాం.ప్రమాదంలో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు రూ.2 లక్షలు ఇచ్చాం. ఇప్పటివరకు రూ.100కోట్లు ఇచ్చాం. వారి పిల్లలను కూడా చదివిస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ.2019 నుంచి మన పార్టీ కార్యకర్తలను అనేక రకాలుగా వేధించారు. నాపై 22 కేసులు పెట్టారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, అటెమ్ట్ మర్డర్ కేసు పెట్టారు.ఎవరెక్కువకేసులు పెట్టించుకుంటారో వారికి అంతపెద్ద నామినేటెడ్ పదవులు ఇచ్చే బాధ్యత నాది.పార్టీలో రికార్డ్ ఎవరిదో తెలుసా. జేసీ ప్రభాకర్ రెడ్డిపై వంద కేసులు ఉన్నాయి. ఆయన భయపడటం లేదు.చేయని తప్పుకు చంద్రబాబును 53 రోజులు జైల్లో పెట్టారు. మొదటిరోజు ములాఖత్ కు వెళ్లి కన్నీరు పెట్టుకున్నాను. మేం ములాఖత్ అయిన బిల్డింగ్ చంద్రబాబు గారు కట్టిందే. ఆయన అరెస్ట్ చేసిన రోజు 3వేల కోట్ల కుంభకోణం అన్నారు. తర్వాత రూ.300 కోట్లు అన్నారు. ఇప్పుడు రూ.27 కోట్లంటున్నారు. వాళ్లు వేసిన చార్జిషీట్ నే కోర్టువారు చీపో ఇదో ఛార్జిషీటా అన్నారు. మై డియర్ జగన్ టైం, డేట్ ఫిక్స్ చేయి, మీ అవినీతిపై, మాపై ఆరోపణలపై చర్చకు సిద్ధం. నువ్వు సిద్ధమా?చట్టాలు ఉల్లంఘించిన వారి పేర్లు రెడ్ బుక్ లో రాశాం. దీనికి డిమాండ్ బాగా పెరిగిపోయింది. దీనిపై కేసు కూడా పెట్టారు. నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయాలన్నారు. మా తాత, మానాన్న గారిలా మంచిపేరు వస్తుందో లేదో నాకు తెలియదు, చెడ్డపేరైతే తీసుకురాను. సూపర్ సిక్స్ కిట్లను క్లస్టర్, యూనిట్ ఇంఛార్జ్ లు ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి.ఈ రెండు నెలలు మీరు ఎక్కడకువెళ్లినా సూపర్ సిక్స్ గురించి చెప్పాలి.వైకాపాకు వాలంటీర్లు ఉంటే టీడీపీకి 60లక్షల మంది కార్యకర్తలు ఉన్నారు.బాదుడే బాదుడు, బాబు ష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారెంటీ బాగా చేసిన వారి పేర్లు నా వద్ద ఉన్నాయి. జూనియర్లను, సీనియర్లను గౌరవిస్తాం. కానీ ఎవరైతే బూత్ లో పనిచేస్తారో వారిని ప్రోత్సహిస్తాం.పార్టీ ఆఫీసుల చుట్టూ కాదు.. ప్రజల చుట్టూ తిరిగితే నేను స్వయంగా వచ్చి నామినేటెడ్ పోస్టులు ఇస్తాం. చంద్రబాబు అరెస్ట్ సమయంలో పవన్ వస్తున్నప్పుడు రాష్ట్రానికి కూడా రానివ్వలేదు. బోర్డర్ లో 3 గంటలు సేపు నిలిపివేస్తే అక్కడే పడుకున్నారు. ఫ్లైట్ కు పర్మిషన్ కూడా ఇవ్వలేదు.టీడీపీ-జనసేన మధ్య చిచ్చుపెట్టడానికి వైకాపా పేటియం బ్యాచ్ సిద్ధంగా ఉన్నారు.సైకో పోవాలి, టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలి. వాళ్లు పెళ్లి చేయలేరు కానీ.. ఉన్న పెళ్లిని చెడగొట్టడానికి సిద్ధంగా ఉంటారు. రూ.5కు ఎలాంటి పోస్టులైనా పెడతారు. తప్పుడు ప్రచారం నమ్మవద్దు. సొండి కులస్తులు ఓబీసీలో చేర్చాలని నాకు అర్జీ ఇచ్చారు. ఓబీసీ విషయం కేంద్రంతో పోరాడాలి. ఎంపీ గారిని గెలిపించాలి. మనం అనుకున్న ప్రభుత్వమే కేంద్రంలో వస్తుంది. టీడీపీ పోరాడుతుంది

# నేడు సిఎం రాక

(మొదటి పేజీ తరువాయి)

ఓడిన జట్లు మూడోస్థానానికి పోటీపడనున్నాయి.మహిళా వాలీబాల్: సెమీస్‌కు అన్నమయ్య జట్టుతోపాటు విశాఖ జట్టు చేరుకున్నాయి. క్వార్టర్‌ఫైనల్స్ చివరి రెండు మ్యాచ్‌లలో గెలిచిన జట్లు సెమీస్‌కు అర్హత సాధించనున్నాయి.పురుష వాలీబాల్: క్వార్టర్ ఫైనల్స్‌లో విజయంతో అనకాపల్లి, పార్వతీపురం మన్యం జట్లు సెమీస్‌కు అర్హత సాధించగా వీటితో తలపడేందుకు క్వార్టర్ ఫైనల్స్‌లో చివరి రెండు మ్యాచ్‌లు గెలిచిన జట్లు సిద్ధపడనున్నాయి.

**మహిళా కబడ్డీ:**

సెమీస్‌లో అనకాపల్లి జట్టుతో ప్రకాశం జట్టు, అనంతపురం జట్టుతో విశాఖ జట్టు తలపడనున్నాయి. విజయం సాధించిన జట్లు ఫైనల్స్‌కు అర్హత సాధించనుండగా ఓడిన జట్లు మూడోస్థానానికి పోటీ పడనున్నాయి.

పురుష కబడ్డీ: క్వార్టర్‌ఫైనల్‌లో విశాఖ జట్టుతో కర్నూలు జట్టు తలపడనుంది.

మహిళా ఖోఖో: క్వార్టర్‌ఫైనల్స్‌లో అనకాపల్లితో కృష్ణా, ప్రకాశంతో ఏలూరు, కాకినాడతో నెల్లూరు, విజయనగరంతో అనంతపురం జట్లు తలపడనున్నాయి. విజయం సాధించిన జట్లు సెమీస్‌కు అర్హత సాధించనున్నాయి.

పురుష ఖోఖో: క్వార్టర్‌ఫైనల్స్‌లో కాకినాడతో ప్రకాశం, కర్నూలుతో కృష్ణా, అనంతపురంతో బాపట్ల, శ్రీకాకుళంతో అనకాపల్లి జట్లు తలపడునున్నాయి. విజయం సాధించిన జట్లు సెమీస్‌కు చేరుకోనున్నాయి.

# పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సీఈవో

(మొదటి పేజీ తరువాయి)

లోపలకు చేరుకునేందుకు అనువుగా ర్యాంపులు ఉండాలని, విద్యుత్తు సౌకర్యం, తాగునీటి వసతి, ఫ్యాన్లు ఇతర వసతులు తప్పకుండా కల్పించాలని అధికారులను ఆదేశిం చారు. ఓటర్లకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా వసతులు కల్పించాలని, పటిష్ట చర్యలు చేపటా ్టలని సంబంధిత అధికారులకు సూచించారు.వారి వెంట ప్రత్యేక ఉప కలెక్టర్ డి. అఖిల, స్థానిక రెవెన్యూ అధికారులు, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

# నిమ్మకు నిరెత్తని వాణిజ్య పన్నుల శాఖ ?

(మొదటి పేజీ తరువాయి)

అలసత్వం ప్రదర్శిస్తున్నారు. అందరూ పన్నులు చెల్లిస్తే బాగుండు కానీ చాలా మంది పన్నులు ఎగవేస్తూ రాష్ట్ర ఖజానా కు భారీ కన్నం పెడుతున్నా చూసి స్పందించే అధికారిలేక ఇష్టారాజ్యంగా అక్రమ వ్యాపారాలు కొనసాగుతున్నాయి. అనకాపల్లిలో ఒక అసిస్టెంట్ కమీషనర్, ఒక డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్, మరో ఇద్దరు జీఎస్టీఓలు, అత్యుతాపురంలో ఒక అసిస్టెంట్ కమీషనర్, ముగ్గురు డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లు, ఆరుగురు జీఎస్టీఓలు ఉన్నప్పటికీ సీవీటీ లపై దృష్టిపెట్టలేకపోతున్నారు. ఫలితంగా అక్రమ వ్యాపారాలను, అక్రమ రవాణాను ఆ శాఖ అధికారులే బలపరుస్తున్నారని బహిరంగ రహస్యంగా వినిపిస్తోంది. అనకాపల్లి కార్యాలయానికి కూతవేటు దూరంలో ఒక ట్రాన్స్పోర్ట్ కార్యాలయానికి తరచూ పెద్ద పెద్ద లారిలతో సరుకులు వస్తున్నాయి. ఒక వర్గం వ్యాపారులందరూ ఆయన ట్రాన్స్పోర్ట్ లో మాత్రమే సరుకు రవాణా చేస్తుంటారని భోగట్టా. మరి ఆ ట్రాన్స్పోర్ట్ కు అనుమతులు ఉన్నాట్టా? బిల్లలతోనే సరుకు రవాణా జరుగుతుందా? అయితే మరేందుకు ఇప్పటివరకు ఆయన ఒకసారి కూడా వాణిజ్య పన్నులు పే చేయలేదట. అలానే చాలా చోట్ల అనుమతులు లేని వాహనాలతో రవాణా కానిచ్చేస్తున్నారు మరీ వాటి సంగతేంటీ ? అసలు గూడ్స్ ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలకు అనుమతులు ఉంటున్నాయా! 50 వేలు ఖరీదుకు మించిన అన్ని రవాణా వాహనాలకు వే బిల్లు తప్పనిసరిగా ఉండాలి. మరి వుంటున్నాయా ? ఉంటే ఎవరు చెక్ చేస్తారు. రెండేళ్లుగా లేని వాహన తనిఖీల్లో ఎవరు చెక్ చేశారు. ఆ శాఖ అధికారులు వాహనాల తనిఖీలు ఎందుకు చేయడం లేదు. ఎవరైనా రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందా! పైవి ఏవీ కాకుంటే అంతుచిక్కని ఈ రహస్యం ఆంతర్యం ఎంటి? ఆన్లైన్ లో టాక్స్ పే చేస్తున్నాం, జీఎస్టీ కడుతున్నాం అంటే చెక్ చేయాలి కదా. సరుకు రవాణా చూడాలి కదా! అతి తక్కువ రేట్లకు దొరికే తక్కువ క్వాలిటీ వస్తువులు, అసలు తయారీ సంస్థల వివరాలు, కంపెనీ చిరునామా వివరాలు లేని వస్తువులు ఇలానే మార్కెట్లోకి వస్తున్నాయా? వీటినే అమాయకపు ప్రజలకు అంటగడుతున్నారా? ఇదంతా వాణిజ్య పన్నుల శాఖ లోపమేనా? లేక కానరాని వాహన తనిఖీల?.

## కేంద్ర ప్రభుత్వంలో లక్షమంది

## యువత భాగస్వామ్యం కావడం శుభపరిణామం

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతోందని, ఆత్మనిర్భర భారత్, వికసిత్ భారత్ అంటూ పొరుగు దేశాలకు పోటీ ఇస్తోందన్నారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశ ప్రజలకు అన్ని రంగాల్లోనూ సేవలందుతున్నాయని కొనియాడారు. అనంతరం సీఐఎస్ఎఫ్ సహా పలు విభాగాల్లో ఖాళీల్ని భర్తీ చేస్తూ ఇచ్చే అప్పాయింట్ మెంట్ లెటర్లను 197మంది నిరుద్యోగ అభ్యర్థులకు ఆయన అందజేశారు. అంతేకాకుండా ఆన్‌లైన్ లెర్నింగ్ మాడ్యూల్, కర్మ యోగీ పేరిట మాడ్యులర్‌ను ఆవిష్కరించారు. మోడీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రధాని మోడీ ప్రసంగాన్ని వివరించారు. జీవీఎల్‌తో కలిసి వివిధ పథకాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# మార్చి 18 నుండి 30 తేదీ వరకు 10 పరీక్షలు

## పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్



శ్రీకాకుళం, ఫిబ్రవరి 12( మేజర్ న్యూస్): పది పరీక్షలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జీలాని సమూన్ ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహణపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులుతో సోమవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షలు మార్చి 18వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతాయన్నారు. సమయం ఉదయం గంటలు 9.30 నిమిషాలు గంటలు 12.45 నిమిషాల వరకు జరుగుతాయన్నారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకుత్రావు లేకుండా చర్యలు చేపట్టాలన్నారుజిల్లా నుండి 30,574 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అంతటా 145 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడమైనదని, 07 ఫ్లైయింగ్ స్క్వాడ్స్, చీఫ్ సూపరింటెండెంట్లు 145 మందిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకొనేలా సరిపోయే ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి చేరుకోవాలన్నారు. పరీక్షలు విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లా విద్యా శాఖ, సహాయ కమిషనర్ ప్రభుత్వ పరీక్షల విభాగం మాట్లాడుతూ పదవ తరగతి లియాఖత్ అలీఖాన్ పరీక్షలు నిర్వహణకు సంబంధించిన వివరాలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎ.ఆర్. రాధిక, డిఆర్ఓ ఎం. గణపతి రావు, ఆర్డిఓ సి హెచ్ రంగయ్య, డిఎంహెచ్ఓ బి.మీనాక్షీ తదితరులు పాల్గొన్నారు

# ఆటోలో వచ్చి బంగారం తెంచేసిన ముగ్గురి అరెస్టు

## - దొంగ బంగారం కొన్నందుకు మరొకరు

## - గాజువాక క్రైం పోలీసుల చొరవ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** వాకింగ్ చేస్తున్న వృద్ధురాల్ని ఆటోలో ముగ్గురు వ్యక్తులు వెంబడిరచి ఆమె మెడలోని గొలుసు తెంచేసి నగదు పట్టుకుపోయిన ముగ్గుర్ని గాజువాక పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దొంగ బంగారం కొనుగోలు చేసినందుకు రిసీవర్‌నూ కటకటాలపాల్జేశారు. గాజువాక క్రైం సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శ్రీహరిపురానికి చెందిన షియా ప్రసాద్ సింగ్ (84) గత నెల 24న గొందేశిపాలెంలో వాకింగ్ చేస్తుండగా ఏపీ 39 వీడీ 1896అనే ఆటోలో పెదగంట్యాడకు చెందిన చేపల ఆనంద్ (32), హనుమంతవాకకు చెందిన చిరుపాటి రాజు (21), పెదగంట్యాడకు చెందిన కంబాల శ్రీను అనే వ్యక్తులు వెంబడిరచి ఆమె మెడలోని తులం బంగారు చైన్ లాక్కుని, నగదు లాక్కొని వెళ్లిపోయారు. ఈ హఠాత్ పరిణామానికి భీతిల్లిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**సీసీ ఫుటేజీ ద్వారా** బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గాజువాక క్రైం పోలీసులు సీసీ ఫుటేజీ ద్వారా దొంగల ఆచూకీని కనిపెట్టగలిగారు. విచారణలో పై ముగ్గురు నేరం చేసినట్టు తేలడంతో వారిని సోమవారం అరెస్టు చేసి వారి నుంచి బంగారం, నగదుతో పాటు మద్యం సీసాలు, దోపిడీకి ఉపయోగించిన ఇనుపరాడ్డు, ఆటోనూ స్వాధీనం చేసుకున్నారు. అయితే పై వ్యక్తులు చోరీ చేసిన బంగారాన్ని కొనుగోలు చేసిన దిగువ జాలరిపేటకు చెందిన సీహెచ్ ఎల్లాజీ (35)ని కూడా అరెస్టు చేశామని పోలీసులు వెల్లడిరచారు. క్రైం డీసీపీ వెంకటరత్నం, క్రైం ఏడీసీపీ గంగాధరం, జోన్%--%2 క్రైం ఏసీపీ సునీల్ ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మథ, ఏఎస్ఐ రవి, కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, లక్ష్మణ కుమార్, రాంబాబు, తులసి, రమేష్ రంగంలోకి దిగి నిందితుల్ని గుర్తించగలిగారని, నిందితుల్లో ఒకరు పాత నేరస్తుడేనని సీఐ శ్రీనివాసరావు ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. ఆటో నంబర్ ప్లేట్ సరిగా లేకపోయినా, పాత కేసును తిరగదోడి నిందితుల్ని గుర్తించగలిగామని, సీసీ ఫుటేజీల్ని సేకరించడంలో సిబ్బంది ప్రతిభ కనబర్చగలిగారని సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# విజయవంతంగా 10 రూపాయల భోజనాలు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** రౌండ్ టేబుల్ సంస్థ సహకారంతో శ్రీ స్వామి వివేకానంద సత్యం సేవా సంస్థ ఆధ్వర్యంలో గోశాల ఆస్పెట్లో ఉండే పేషెంట్ స్థాయికులకు ఓపిక వచ్చే పేషెంట్లకు కేవలం పది రూపాయలకి నాయనమైన బోయిన అందించడం జరుగుతుంది 290 రోజులు రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రౌండ్ టేబుల్ సమస్త సభ్యులు మసూద్ అహ్మద్ గారు మాట్లాడుతూ దూరం ప్రాంతం నుంచి వచ్చిన పేషెంట్ సహాయకులకు ఈ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగింది నాణ్యమైన రైసు తో భోజనం కూర రసం తయారు చేయడానికి 35 రూపాయలు పడుతుందని మేము కేవలం పది రూపాయలకి అందజేస్తున్నవని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు కోశాధికారి సిహెచ్ పైడ్రాజు సభ్యులు సత్తిబాబు సత్యనారాయణ శ్రీరామ్ పాల్గొన్నారు

# ఎన్‌డీపీఎస్ కేసులపై త్వరలో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. క్షేత్ర స్థాయిలో పోలీస్ సేవలుండాలని ఆకాంక్షించారు. దించాలి. ఆర్నెళ్ల పాటు విశాఖ రేంజి పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించేలా సిబ్బందితో మాట్లాడతామన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ఏజెన్సీ ప్రాంతంలో నిఘా విస్తృతం చేస్తామని, ప్రజల సహకారంతోనే ఏద్నైనా సాధ్యమవుతుందన్నారు. అనంతరం ఆయనకు సిబ్బంది, జిల్లాల ఎస్పీలు సాదర స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు.

# బోడి దొరను అన్ని వర్గాలూ ఆదుకోవాలి

## సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి



విశాఖపట్నం, ఫిబ్రవరి 12: ఊపిరితిత్తుల వ్యాధితో విశాఖ కేజీహెచ్‌లోని ఎస్-4విభాగంలో చికిత్స పొందుతున్న బోడి దొరను అన్ని వర్గాలూ ఆదుకోవాలని ఏపీ నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సమయం హేమంత్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దేశ స్వాతంత్రం గురించి, తెల్లదొరల్నే ఎదిరించిన అల్లూరి సీతారామ రాజు సమకాలికుడు, విశాఖ జిల్లా కొయ్యూరు వాసి గాటందొర మనుమడు బోడి దొరను సీఎం జగన్ కూడా పరామర్శించాలన్నారు. ప్రధాని మోడీ సైతం ఇటీవల ఆయన్ను సత్కరించిన విషయం తెలిసిందే. అంతేకాకుండా దొర కుటుంబానికి ప్రభుత్వమే జీవితకాలం ఆదుకోవాలన్నారు. దేశంలోని వివిధ వర్గాల దృష్టికి కూడా దొర విషయాన్ని తీసుకు వెళ్లాలన్నారు. టైమ్స్ అఫ్ ఇండియా పత్రిక వెలుగులోకి తీసుకు వచ్చిన ఈ విషయమై స్పందించిన బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి రామారావు కూడా ఆయన్ను ఆదుకునేందుకు ముందుకొచ్చారు. అంతేకాకుండా వారికి నెల రోజులకు సరిపడే భోజన సామాగ్రి అందజేస్తామని హేమంత్ ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. తమ వినతిని గౌరవించే కేజీహెచ్ ఆర్ఎంవో తులసి లక్ష్మి బోడి దొర సౌకర్యార్థం ప్రత్యేక గది ఏర్పాటు చేశారని హేమంత్ కొనియాడారు.

# తాను మూరు?డినవే నిజాన్ని ఒప్పుకున్న లోకేష్ .

## - తాతయ్య దేవుడు మీ నాన్న రాముడు మరి ఎందుకు వెన్నుపోటు.

## - దేవుడు చావుకు రాముడే కారణం కాదా?

## - నీ రెడ్ బుక్కు నల్ల బుక్కు జాగ్రత్తగా దాచుకో.

## - మళ్లీ వైసీపీ దే అధికారం, జగనన్నే ముఖ్యమంత్రి.

## - వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్

నరసన్నపేట, ఫిబ్రవరి 12 (మేజర్ న్యూస్): నారా లోకేష్ నోరిప్పితే అన్నీ అబద్దాలే చెప్పి తనంతట తానే మూరు?డనని మాత్రం నిజం ఒప్పుకున్నాడని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. లోకేష్ తనకు తాను సచ్చీలునిగా నిప్పుగా అభివర్ణించుకుంటున్నాడని అతడు నిప్పు కాదు ఇనుముకు పట్టే తుప్పు అని దుయ్యబట్టారు. ఆయన సోమవారం నరసన్నపేట నియోజకవర్గంలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల సందర్భంగా మాట్లాడుతూ ఎదో యాత్ర పేరుతో నరసన్నపేటకు వచ్చిన లోకేష్ పగటి కలలు కంటున్నాడని విమర్శించారు. మా తాతయ్య దేవుడు నాన్న రాముడు అన్న లోకేష్ రాముడు దేవుడుకు వెటన్నుపోటు పొడిచి ఎందుకు చంపాడో ప్రజలకు వివరిస్తే బాగుండేదని, మీ దేవుడు చావుకు రాముడే కారణం కాదా? ఆత్మ విమర్శ చేసుకొని చిలక పలుకుల పలికితే బాగుంటుందని, నీ రెడ్డ బుక్కు నల్ల బుక్కు పచ్చబుక్కుతో మాకేంటి పనిని, నీ తాటాకు చప్పుళ్లకు భయపడేది ఎవరూ లేరని ఇక్కడ ఉన్నది రైతుబిడ్డ అని నీలాగా మోసాలతో పెరిగే వ్యక్తులు కాదని, ఈ రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని జగనన్నే ఈ రాష్ట్రానికి మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారని లోకేష్ రెడ్ బుక్ లో అక్షరాలు రాసుకుంటే మంచిదని మతిమరుపుతో మరిచిపోయే ప్రమాదం ఉందని కృష్ణ దాస్ అన్నారు. లోకేష్ కి మేనిఫెస్టో అంటే తెలుసా అని ప్రశ్నించారు. ఎన్నికలు అయిపోయిన వెంటనే దాని గురించి మర్చిపోయే మీకు.. మేనిఫెస్టోను దైవంలా భావించి 99 శాతం హామీల నెరవేర్చిన మాకు ఎంతో తేడా ఉందన్నారు. రక్త పిశాచిలు మీరేనని.. వీధి వీధికి సందు గొందుకి బెల్టు షాపులు పెట్టి ఒళ్ళు గుల్ల చేసింది మీరు కాదా? అని నిలదీశారు. రా నీకు నచ్చిన ప్రభుత్వ పాఠశాలకి.. లేదా ప్రభుత్వ ఆసుపత్రికి.. ఎందుకు ఏదైనా గ్రామానికి వెళ్దాం రా చూద్దాం రా.. నాడు నేడుతో మారిన రూపురేఖలు చూసి నోరు మూగబోయిందా? అని సవాల్ చేశారు. ప్రతి గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, డిజిటల్ లైబ్రరీ ఇలా చేసిన నిర్మాణాలతో వారి కళ్ళు బైర్లు కమ్మాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో కూడా ఓడిపోయే మీరు ఎలాగూ ఇచ్చేది లేదు చచ్చేది లేదు! అందుకే నోటికి ఏది పడితే అది వాగ్దానాలు చేయడం మీ బాబు కొడుకులకి అలవాటేగా? అని ప్రశ్నించారు. 14 ఏళ్ళు సీఎంగా ఉన్న మీ బాబు పేరు చెప్తే టక్కున గుర్తొచ్చే ఒక్క పథకమైన ఉందా? పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకున్నది మీరు కాదా? అని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అంటే ఓటు బ్యాంకుగా చూసారే తప్ప ఒక పోర్ట్ గాని, ఒక మంచి నీటి పథకం గాని, ఒక కిడ్నీ రీసెర్చ్ సెంటర్ గాని, వంశధార పథకమైనా రిమ్స్ ఆసుపత్రి అయినా ఏదైనా మీరు చేయగలిగారా? అన్నారు.రాష్ట్రంలోనే మోడల్ కాలనీగా నిలిచిన జమ్ములో జరుగుతున్న 3 వేలకు పైగా జగనన్న ఇళ్ల నిర్మాణం చూసి తట్టుకునే ధైర్యం ఉందా? నరసన్నపేట టౌన్ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి చూడు.. నిజమేమిటో కనిపిస్తుందని అన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో రూ.150 కోట్లతో నిర్మించిన రోడ్లు గురించి గర్వంగా చెప్పగలమన్నారు. ఒక బీసీని డిప్యూటీ సీఎం చేయగలిగిన ఒక పెద్ద గొప్ప మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి. బీసీలను వాడుకుని వదిలేసిన ఘనత మీ తండ్రీ కొడుకులదని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర నుంచి శంఖారావం పేరుతో లోకేష్ చేస్తున్న యాత్ర టిడిపి శవ యాత్ర అని కృష్ణ దాస్ అభివర్ణించారు.



# రిజిస్ట్రేషన్లు వేగంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

చేర్పులు, మార్పులు కోసం వచ్చే దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, ముఖ్యంగా రోజులతరబడి ఉండిపోయిన పెండింగ్ దరఖాస్తులపై దృష్టి పెట్టాలని సూచించారు. తొలగింపులకు సంబంధించిన ధరఖాస్తులను జిల్లా ఎన్నికల అధికారి ద్వారా ఎన్నికల కమషన్ నుంచి అనుమతి పొందాల్సి ఉందని స్పష్టం చేశారు. ఆడుదాం ఆంధ్రా క్రీడల నిర్వహణకు సంబంధించి తక్షణమే యుసిలను పంపించాలని ఆదేశించారు. గృహనిర్మాణ కార్యక్రమంలో భాగంగా మెగా కంప్లీషన్ డ్రైవ్ లక్ష్యాన్ని చేరుకొనేందుకు ప్రతీఒక్కరూ కృషి చేయాలన్నారు. అడ్వాన్సులు ఇస్తున్నప్పటికీ, గృహనిర్మాణ స్థితుల్లో మార్పులు రావడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, లబ్దిదారులను చైతన్య పరిచి, ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయించాలని జెసి సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ పి.బాలాజీ, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, మెప్మా పిడి సుధాకరరావు, సచివాలయాల స్పెషల్ ఆఫీసర్ నిర్మలాదేవి, సర్వే ఎడి త్రివిక్రమరావు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఉమాశంకర్, ఐసిడిఎస్ పిడి శాంతకుమారి, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, వివిధ ప్రాంతాలనుంచి ఆర్‌డిఓలు, ఇఆర్ఓలు, మండల ప్రత్యేకాధికారులు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు

# ఓటర్‌గా నమోదు చేసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వరకు వచ్చిన ల పై తగు చర్యలు తీసుకొని ఆమోదించిన అన్ని ధరఖాస్తులని ఓటరుజాబితాలో నమోదు చేస్తారాన్నారు. రాబోయే సాధారణ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకొనేందుకుఅవకాశం కల్పించబడుతుందన్నారు. ప్రజా ప్రాతినిధ్య చట్టం 1950 నందు సెక్షన్ 17 మరియు 18 ప్రకారం ఒక వ్యక్తికి ఒకటికన్నా ఎక్కువ సంఖ్యలో ఓటరుగా నమోదు కాబడి వుండకూడదన్నారు. అదే చట్టంలో సెక్షన్31 ప్రకారం ఎవరైనా ఒక వ్యక్తీ వోటరు జాబితాలో లేదా దాని నుండి ఏదైనా ఎంట్రీని చేర్చడంలేదా తొలగింపు, కోసం తెలిసి తప్పుడు సమాచారం సమర్పించినట్లు రుజువైతే ఆ వ్యక్తి శిక్షార్హుడు అవుతారని తెలిపారు. ఒకే వ్యక్తి అధిక సంఖ్యలో దరఖాస్తులుసమర్పించడం అంగీకరించబడదన్నారు. తప్పు గా ఫారం-7లు సమర్పించారని విచారణలోరుజువైతే శిక్షార్హులు అని కూడా ఎన్నికల అధికారి హోదాలో కలెక్టర్ మల్లికార్జున తెలిపారు.

## అనకాపల్లి నుంచి అచ్యుతాపురం రోడ్డు వెంటనే నిర్మాణం చేపట్టాలి: సిపిఎం



**అచ్యుతాపురం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:** అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే గుంతలు పడిన రోడ్డును యుద్ధ ప్రాతిపదికన కొత్త రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అచ్చుతాపురం మండలంలో అచ్చుతాపురం జంక్షన్, కొండకర్ల, హరిపాలెం, తిమ్మరాజుపేట గ్రామాల్లో మానవహారం నిర్వహించడం జరిగింది ల ఈ రోడ్లో అనకాపల్లి ప్రయాణించాలంటేనే ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని ఈ ప్రభుత్వానికి ప్రజలు బాధపట్టదా ప్రభుత్వం వెంటనే శాశ్వతంగా రోడ్డు వెయ్యాలని లేదంటే ప్రజల ను సమీకరించి పెద్ద ఎత్తున బందు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సాధన కమిటీ కన్వీనర్ కే రామ సదాశివరావు ,కర్రీ అప్పారావు, బుద్ధ రంగారావు, రామ్ కుమార్ ,తెలుగు యువత నాయకులు పురే రాజు, మోసాపేట మాజీ సర్పంచ్ చొప్ప రమణ, రామకృష్ణ, తోపుదుబండ్ల సంఘం నాయకులు యు చిన్నారావు, ఆటో యూనియన్ నాయకులు చండీ, అప్పారావు ,రాజు, కడారి అప్పారావు, సిఐటియు నాయకులు సోము నాయుడు, అచ్చుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము, కన్నుం నాయుడు, పరదేశి నాయుడు, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం

**రూ.26 లక్షల వ్యయంతో డ్రైనేజ్ నిర్మాణ పనులు ప్రారంభం**





**పాయకరావుపేట ఫిబ్రవరి 12 మేజర్‌న్యూస్:**పట్టణంలో మరో అభివృద్ధి కార్యక్రమానికి ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు.పట్టణంలోని జగతా శేషయ్య నగర్ రోడ్డు లో సుమారు రూ.26 లక్షల మండల పరిషత్ నిధులతో కిలోమీటర్ పొడువు డ్రైనేజ్ నిర్మాణ పనుల కార్యక్రమానికి ఆదివారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి వెంటనే పనులు ప్రారంభించారు.కొన్ని సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో డ్రైనేజీ లేక మురికి నీరు రోడ్లమీద,ఇళ్ల ముందు,చుట్టుపక్క ఉన్న ఖాళీ స్థలాల్లోనూ నిలిచిపోయి అక్కడ ఉన్నవారు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి.ఏళ్ళ తరబడిగా ఆ ప్రాంతవాసులు డ్రైనేజ్ లేక పడుతున్న సమస్యలను ఉప సర్పంచ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి నూతన డ్రైనేజీ పనులు ప్రారంభించడంతో ఆ ప్రాంతవాసులు ఒక్కసారిగా ఆనంద వ్యక్తం చేశారు. డ్రైనేజ్ నిర్మాణంతో మురికి నీరు సమస్యకు ఇక శాశ్వత పరిష్కారం దొరుకుతుందని అక్కడ ఉన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ గారా ఉష శ్రీ ప్రసాద్,వైసిపి జిల్లా ప్రచార కమిటీ విభాగం అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా,ఇసరపు తాతారావు,ఎంపీటీసీ గుల్లా దివ్య నాగరాజు,వార్డు సభ్యులు పిరాది రాజు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## రేపు మార్కెట్ ఆసీలు బహిరంగ వేలం పాట

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను మార్కెట్ ఆసీలు బహిరంగ వేలం పాటను ఈనెల 13వ తేదీ ఉదయం 11 గంటలకు నగరపాలక సంస్థ కార్యాలయం నందు నిర్వహించనున్నట్లు కమిషనర్ ఎం.మల్లయ్య నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థకు సంబంధించిన మార్కెట్ ఆసీలు వసూలు లీజు గుత్త హక్కులు 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టవలసిన బహిరంగ వేలంపాటను 31.1. 24 తేదీ న నిర్వహించవలసినప్పటికీ పరిపాలన సంబంధమైన కారణాల రీత్యా వాయిదా పడినది. కావున ఈనెల 13వ తేదీన నిర్వహించనున్న వేలంపాటలో తగిన ఆర్థిక స్తోమత కలిగిన, ఆసక్తిగల పాటదారులు సదరు వేలంపాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనదని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## రిసర్వే పేరుతో భూస్వాములకు భూములు అన్యాక్రాంతం



నక్కపల్లి:మండలంలోని జి.జగన్నాధపురం లో రిసర్వే పేరుతో సర్వే చేసి భూస్వాములకు పేదల భూములు అన్యాక్రాంతం చేస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆరోపించారు.సర్వే నెంబర్ 149,150, 151,152లో నానేపల్లి సత్యనారాయణ మరికొంతమంది రైతులు వారిపేరట పాసుపుస్తకాలు,సొంత భూములలో ఇప్పటికి వరకు వారే సాగు చేసుకొనియున్నారు.రిసర్వే లో భూసరిహద్దుల చట్టం 1923లో9(2) ప్రకారం రైతుల పేరిట నోటిసులు అందజేశారు.ఆన్ లైన్ లో మాత్రం పేదల భూముల ప్రక్కన కాకినాడకు చెందిన ఒక భూస్వామికి 30 ఎకరాలు ఉండటంతో ఆయన పేరట ఎకరం,అర ఎకరం ఉన్న రైతులు భూములు వారి పేరట రికార్డులు నమోదు చేసారని అన్నారు.పేదల భూములు పెత్తందారుల సొత్తుగా ఈ ప్రభుత్వంలో మారిందని అన్నారు.రికార్డులు పరిశీలించి పేద రైతులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నానేపల్లి రాఘవ, మారిశెట్టి నానాజీ, అమలాపురం సర్పంచ్,శంకర్రావు, పొక్కుర్తి నాగేశ్వరరావు, కక్కుర్తి రాజు, జో గి రాజు,ఎరిపిల్ల అప్పలరాజు,ప్రసాదు నూకరాజు పాల్గొన్నారు

## నక్కపల్లి జనసేన పార్టీ మండల ప్రధానా కార్యదర్శిగా బొంది గుర్రన్న



నక్కపల్లి(మేజర్ న్యూస్)నక్కపల్లి మండలం జన శెన పార్టీ ప్రధాన కార్యదర్శి గా రాజయ్యపేట గ్రామానికి చెందిన బొంది గుర్రన్న ను నియమిస్తున్నట్లు జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గెద్దం బుజ్జి తెలిపారు.పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. నక్కపల్లి మండల కమిటీ లో ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు బొంది గుర్రన్న నియోజకవర్గ గెద్దం బుజ్జి కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు నాపై ఉంచిన నమ్మకాని నిలబెట్టుకొనేలా పనిచేస్తాన్నారు.గుర్రన్న ఎంపికపై రాజయ్యపేట జనసేన నాయకులు జనసైనికులు హర్ష వ్యక్తం చేశారు .

## సైబర్ క్రైమ్ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు



పరవాడ, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థి, విద్యార్థినులకు సైబర్ క్రైమ్ మరియు ట్రాఫిక్ నిబంధనలపై సిఐ ఎస్.బాల సూర్యారావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై టి.మల్లేశ్వరరావు మరియు తన సిబ్బందితో కలిసి పాఠశాలలో విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు ట్రాఫిక్ నిబంధనలపై క్విజ్ నిర్వహించారు. ఇందులో సరైన సమాధానాలు చెప్పిన పదవ తరగతి విద్యార్థులు బొంగు కార్తీక్, బైరెడ్ల కుష్వంతులకు 500 రూపాయలు చొప్పున నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని బట్టి ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనం నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా ఈ మధ్యకాలంలో విపరీతంగా జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తప్పనిసరిగా మనం ఉపయోగిస్తున్న ప్రతి వాహనానికి ఇన్సూరెన్స్ మరియు సంబంధిత వాహన రికార్డులు ఉండేలా చూసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ పోలీస్ సిబ్బంది , ప్రధానోపాధ్యాయుడు బి. అప్పలనాయుడు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ తవ్వకానికి సహకరిస్తున్న ఏపీఐఐసీ అధికారులపై చర్యలు తీసుకోవాలి



పరవాడ , ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో సర్వేనెంబర్ 11 లో అక్రమ గ్రావెల్ తవ్వకాలను నిలిపివేయాలని తవ్వకాలు చేపట్టిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ జెడ్ ఎం, ఇతర అధికారులపై అక్రమ తవ్వకాలను ప్రోత్సహించి ఈ విధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడం నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు చేపట్టిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం అక్రమ తవ్వకాలకు పాల్పడిన ప్రాంతాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీఐఐసీ అధికారులు మంత్రి కలిసి ఈ విధంగా అక్రమ తవ్వకాలకు పాల్పడడం దుర్మార్గమని ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన మంత్రి ఏపీఐఐసీ వాళ్లు ఈ విధంగా అక్రమ తవ్వకాలను ప్రోత్సహించడం అన్యాయమన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సమగ్ర విచారణ చేసి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# స్పందన దరఖాస్తుల పరిష్కారం వేగవంతం



**-జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి.**

అనకాపల్లి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్ :స్పందన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం మరింత వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ తిరస్కరించిన వాటికి గల కారణాలను అర్జీదారునకు తప్పక తెలియ జేయాలన్నారు. కలెక్టర్ తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి బి. దయానిధి కె.ఆర్.సి.సి. ఉప కలెక్టర్ ఏ.మహేష్, డిఆర్ఓ డిఆర్డిఏ పిడి శచీదేవి, భూమి సర్వే ఏ.డి. ఎస్.గోపాలరాజ స్పందన అర్జీలను స్వీకరించారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 365 అర్జీలు వచ్చాయి. స్పందన కార్యక్రమంలో అందరు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మపాల పీహెచ్సీ అభివృద్ధికి కృషి.

**- ఎంపిపి, పీహెచ్సీ చైర్మన్ గొర్లి సూరిబాబు**



అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: అనకాపల్లి మండలంలో గల తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ నసరత్ షమీం మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మీటింగ్ సోమవారం నిర్వహించారు. వివిధ అంశాలపై అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించారు. అలాగే ఫ్లోరోసిస్ వ్యక్తులకు వీల్ చైర్స్ ను రాష్ట్ర ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, హాస్పిటల్ చైర్మన్ గొర్లి సూరిబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విల్లూరు కుమారి చంద్రశేఖర్, తుమ్మపాల సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, శంకరం సర్పంచ్ పసుపులేటి లక్ష్మీరామకృష్ణ, ఎంపీటీసీలు పన్నీరు కొండలరావు, పంచదారల కన్నారావు, వైస్ సర్పంచ్ చదరం చిన్న, మాజీ వైస్ సర్పంచ్ శ్రీను, ఫ్లోరోసిస్ డాక్టర్ ఎ.విశ్వనాథం, డాక్టర్ శారద, మెడికల్ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి డీఎస్సీ నోటిఫికేషన్ ఎన్నికల స్టంట్



**సైకో జగన్ రెడ్డి పనుల వల్ల నిరుద్యోగ యువతపై తీవ్ర ఒత్తిడి.**

**రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలి.**

**గవర్నర్ కి లేఖ రాసిన మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇ పీలా గోవింద్**

అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: నాలుగున్నర యేళ్లుగా ఇవ్వని డీఎస్సీ నోటిఫికేషన్ కేవలం నిరుద్యోగులను మోసం చేసేందుకే ఎన్నికల ముందు ఇవ్వడం జగన్ రెడ్డి ఎన్నికల స్టంట్ అని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ ఆరోపించారు. జగన్ రెడ్డి ఎన్నికలల్లో ఇచ్చిన ఏటా జాబు క్యాలెండర్ హామి మరచి లక్షలాది మంది యువతను మోసం చేశాడని ఆరోపించారు. డీఎస్సీ, టెట్ అభ్యర్థుల అర్హత వయస్సు 47 సంవత్సరాలకు పెంచాలని ఆయన గవర్నర్ ని లేఖలో కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 18,520 టీచర్ పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఆయన డీఎస్సీ నోటిఫికేషన్ పై రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కీ లేఖ రాశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఫిబ్రవరి 08 తేదిన టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదుల చేసారు అనీ , టెట్ పరీక్ష ఫిబ్రవరి 27 -మార్చి 09 మధ్య, డీఎస్సీ పరీక్ష మార్చి 15 - 30 గా ఉండే విధంగా నోటిఫికేషన్ విడుదుల చేసిందని దీని వలన రెండింటికి కలిపి 35 రోజుల సమయం మాత్రమే ఉందని, ఉద్యోగార్ధులకు ఇది చాల తక్కువ సమయం అన్నారు. దీనివలన యువత తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారు అని అన్నారు. టెట్, డీఎస్సీ పరిక్షలకు మధ్య సమయం తక్కువే ఉండడం వలన నిరుద్యోగులు రెండు పరిక్షలకు సన్నద్ధం అవ్వడం అనేది కష్టమైన పని అన్నారు. గత ప్రభుత్వాలు టెట్ పరిక్షల ఫలితాలు వచ్చిన తరువాత డీఎస్సీ పరీక్షలు 90 రోజులు అనగా మొత్తం 150 రోజులు సమయం ఇచ్చి యువత పరిక్షలకు సన్నద్ధం అవ్వడానికి అవకాసం ఇచ్చేవారు అనీ అంతేకాకుండా టెట్, డీఎస్సీ పరిక్షలకు ఒకటే సిలబస్ ఉండేది కానీ ప్రస్తుత ప్రభుత్వం 3 వేర్వేరు సిలబస్ లను ఇచ్చిందని అన్నారు. కనీసం రెండు పరిక్షలకు మధ్య 120 రోజులు సమయం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా గతంలో అసెంబ్లీ సమావేశాలలో సభ్యులు అడిగిన ప్రశ్నకు రాష్ట్రం మొత్తం మీద 18520 టీచర్ ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయని ప్రభుత్వమే తెలిపింది అని, కానీ వైకాపా ప్రభుత్వం మాత్రం నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చెల్లె విధంగా కేవలం 40 శాతం మాత్రమే భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని అన్నారు. వెంటనే పూర్తి ఖాళీలకు నోటిఫికేషన్ విడుదుల చేయాలనీ లేఖలో కోరారు. అంతేకాకుండా గత నాలుగున్నారేల్లు గా ప్రభుత్వం ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో చాలా మంది నిరుద్యోగ యువత వయోపరిమితి పెరిగిపోయిందని దీనితో వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు అని లేఖలో పేర్కొన్నారు. వెంటనే టెట్, డీఎస్సీ పరిక్షల వయోపరిమితిని 42 నుండి 47 ఏళ్లకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కర్రి బాబీ, సేనాపతి స్వరూపా, ముచ్చల సూర్యా, ఆళ్ళ జగన్ తదితరులు పాల్గొన్నారు

# సాయి సంహిత ఫౌండేషన్ కు మూడేళ్లు

**ఫౌండేషన్ వ్యవస్థాపకులు రెడ్డిపల్లి అప్పలరాజు**



భీమునిపట్నం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ :జీవీఎంసీ పరిధి ఒకటవ వార్డు , జి వి యం సి ప్రాథమిక పాఠశాల, ప్రధానోపాధ్యాయులు , సాయి సంహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత మాట్లాడుతూ తాను ప్రారంభించిన సాయి సంహిత ఫౌండేషన్ కు నేటితో మూడేళ్లు పూర్తి అయి నాలుగో సంవత్సరానికి అడుగుపెడుతున్న సందర్భంగా స్థానికం గా ఉన్న వృద్ధులకు, పేదలకు, పేద విద్యార్థులకు దుప్పట్లు, వాటర్ బాటిల్స్, ప్లాంక్ లు, పెన్నులు, కలర్ పెన్సిల్ బాక్స్ లు, రొట్టెలు సుమారుగా 10,000 రూపాయలు విలువైన సామాగ్రిని అందించారు. అలాగే ఉత్తరాంధ్రలో వంద దుప్పట్లు, 100 వాటర్ బాటిల్స్, 100 రొట్టె ప్యాకెట్లు అందించామని తెలియజేశారు. తమ సంస్థ ద్వారా ఎటువంటి సహాయమైన అవసరమైతే తన సొంత జీతం తో సహాయం అందిస్తామని తెలియజేశారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో కరోనా సమయంలో అలాగే నిరుద్యోగులకు ఎంతో సహాయ సహకారాలు అందించామని తెలియజేశారు. ఎంతోమంది ఉన్నత స్థాయికి ఎదిగారని భవిష్యత్తులో వారి ద్వారా కూడా తమ సంస్థను మరింత ముందుకు నడిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాయి సంహిత ఫౌండేషన్ సభ్యులు రెడ్డిపల్లి సన్యాసిరావు, ఆదిలక్ష్మి, మద్దిరెడ్డి సంతోషి కుమారి, సాయి ప్రణీత మరియు జ్ఞాన సంహిత, చాత్రోపాధ్యాయులు స్నిగ్ధ, రమ, వజిద బషీర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## భీమిలి మండలంలో నాగోటి నాగమణి ప్రజా పరిచయం



భీమునిపట్నం రూరల్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్ : భీమిలి మండలం, తాటితూరు, టి. నగరపాలెం లో ఇండిపెండెంట్ అభ్యర్థి నాగోతి నాగమణి ప్రజా పరిచయ కార్యక్రమం లో భాగంగా గ్రామాల లో ప్రజలను పరిచయం చేసుకొని సమస్యలు తెలుసుకుంటున్నారు. ప్రతి గ్రామంలో నీటి సమస్య, కాలువల సమస్యలు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో నాగోటి భాస్కరరావు, లక్ష్మి తదితరులు పాలుగొన్నారు.

## సంగం సంగమేశ్వరునికి మాఘ మాస పూజలు



వంగర, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: సోమవారం నాడు వంగర మండలంలోని సంగాంలో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామి దేవాలయంలో మాఘ మాసం తదియ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సిద్దాంతం గణపతి రావు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం చేయటం జరిగింది. భక్తులు నాగావళి వేగావతి సువర్ణముఖి త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి శివునికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించితిరి.

## లాభాల బాటలో పొదుపు సంఘాలు



**తెర్లాం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** డ్వాక్రా మహిళల లు పొదుపు ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహద పడాలని లాభాల బాటలో పయనించాలని వెలుగు ఎ.పి.ఎం. మోహనరావు ఆశించారు. సోమవారం స్థానిక వెలుగు కార్యలయం లో మహిళా సమాఖ్య సంఘాలతో సమావేశమయ్యారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ మండలంలో మొత్తం 15 వేలకు పైగా పొదుపు సంఘా లు ఉండగా సుమారు 18 వేలకు మహిళలు ఉన్నారని వారంతా ఇంతవరకు వేల కోట్ల రూపాయలు తో అనేక రకాలుగా రుణాలు అందు కున్నారని ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు పొందారని తెలిపారు. .అలాగే స్త్రీనిధి ద్వారా కొంతమంది కిరాణా కోళ్లు గొర్రెలు మేకలు వ్యాపారాలు చేసి ఆర్థిక పురోగతి చెందారని ఆయన అన్నారు. గతంలో పొదుపు సంఘాలు వారు అవగాహన లేకనో లేక దురాశతో కొన్ని సంఘాలు అవినీతికి పాల్పడి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించు కోలేక పోయారని తమ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుతం మాత్రం మహిళలు మంచి అనుభవం తోనూ అవగాహనతో ప్రభుత్వ పథకాలు పొందుతున్నారని తద్వారా ఆర్థిక చేయూత అందుకుంటున్నారు అని ఆయన వెల్లడి %శీ% చారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు వెలుగు సి.సి.లు మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోర్ట్ స్టేడియం వాకర్స్ ట్రెక్కింగ్




విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: అక్కయ్యపాలెం పోర్ట్ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం కంబాల కొండపై ట్రెక్కింగ్ నిర్వహించారు. ఉదయం 7గంటలకు ఆ కొండకు చేరుకొని అక్కడి ట్రెక్కింగ్ జోన్ పైనుంచి ట్రెక్కింగ్ నిర్వహించారు. ఆనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రామ్ నరేష్ బిర్లంగి మాట్లాడారు. వాకర్లంతా ఇలా ఓ సంఘంగా ఏర్పడి ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఆరోగ్య విషయంలో అంతా జాగ్రత్తలు పాటించాలని, తోటి వారికి సహాయపడాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. ప్రసాద్ రావు, సెక్రెటరీ జీపీఅర్ విఠల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక హెూదాపై ఢిల్లీలో నిరసన

**ఎంపీ ఆర్ కృష్ణయ్యతో కలిసి ఆందోళన**



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ఏపీకి ప్రత్యేక హెూదా కల్పించాలని, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ప్రకటించాలని, విభజన హామీ చట్టాల్ని నెరవేర్చాలంటూ ఏపీ బీసీ సంఘం కన్వీనర్ పితాని ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శించారు. న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆదివారం రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎంపీ బీద మస్తానరావు సమక్షంలో ప్లకార్డులు పట్టుకుంటూ నేతలు కొద్దిసేపు ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర పోరాట సమితి నాయకులు వి.శ్యామ్ సుందర్ నాయుడు, వై.వెంకటనాయుడు, బీసీ సేన యూత్ ప్రెసిడెంట్ బి.శరత్‌కుమార్, పరశురాం, అజయ్ పాల్గొన్నారు.

## త్వరలో జీవీఎల్ వైజాగ్ ఐడల్

**పోస్టర్ ఆవిష్కరించిన కేంద్ర మంత్రి రాజీవ్ చంద్ర శేఖర్**



విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ప్రధాని మోడి ఆదేశాలతో దేశంలోని అన్ని ప్రాంతాల్లోని యువతలో ప్రావీణ్యాన్ని వెలికి తీసేలా త్వరలో నైపుణ్యంతో కూడిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు తెలిపారు. ఈ మేరకు పోర్ట్ సాగరమాల ఆడిటోరియంలో సోమవారం జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో కేంద్ర నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ చేతుల మీదుగా 'వైజాగ్ ఐడల్' పోస్టర్ ఆవిష్కరించారు. గీతాలాపన, భారతీయ సంప్రదాయ నృత్యాలు, పాశ్చాత్య నృత్యాలు, ప్రత్యేక టాలెంట్ (మ్యూజిక్, మిమిక్రీ, మ్యాజిక్, ఆర్ట్స్), బాక్స్ క్రికెట్ లాంటి విభాగాల్లో పోటీలుంటాయని నిర్వాహకులు తెలిపారు. 8ఏళ్ల నుంచి 17, 18నుంచి 25ఏళ్ల వయస్సున్న వారంతా ఈ పోటీల్లో పాల్గొనొచ్చని జీవీఎల్ ప్రకటించారు. కార్యక్రమంలో ఈవెంట్ మేనేజర్ వీరూమామా, బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్ టెక్కలి శాఖ ప్రారంభం

**టెక్కలి, జనవరి 12, మేజర్‌న్యూస్:** ఖాతాదారులకు మరింత చేరువగా తమ బ్యాంకింగ్ సేవలను విస్తరించుటకు ఇండియన్ బ్యాంక్ తమ 51వ శాఖను శ్రీకాకుళం జిల్లా టెక్కలి వద్ద వర్చువల్ గా ఈరోజు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సంను గణేషరామన్. ఫీల్డ్ జనరల్ మేనేజర్, హైదరాబాద్ వారు నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుర్బే, జోనల్ మేనేజర్, శ్రీకాకుళం యొక్క స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది, రిటైర్డ్ ఉద్యోగులు, విలువైన ఖాతాదారులు హాజరైనారు. ఈ సందర్భంగా శ్రీ గణేషరామన్ .ఫీల్డ్ జనరల్ మేనేజర్ మాట్లాడుతూ బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ.11.64 లక్షల కోట్లు అధిగమించినట్లు, బ్యాంకింగ్ యొక్క అన్ని పెరామీటర్లలోను ఎఫ్ జీ ఎం ఓ- హైదరాబాద్ నెంబరు-1 స్థానంలో నిలిచినట్లు అయన తెలిపారు. అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం 6 జిల్లాలు ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీసు పరిధిలో మొత్తం 50 శాఖలు కలిగి సుమారు రూ.9600 కోట్ల వ్యాపారం నిర్వహించినట్లు జోనల్ మేనేజర్ .పుర్బే వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరం 3వ త్రైమాసికంలో ఇండియన్ బ్యాంక్ విశాఖపట్నం జోన్ ఎం ఎస్ ఎం ల క్రింద రూ.85.00



కోట్లకు పైబడిన, వ్యవసాయ, బంగారు రుణాల కొరకు రూ.255.00 కోట్లు పైబడిన, ఎస్ ఛ్ జీ లకు సుమారు రూ.56.00 కోట్ల వృద్ధిని సాధించినట్లు ఆయన ఈసందర్భంగా తెలియచేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఇండియన్ బ్యాంక్ టెక్కలి శాఖ బ్రాంచి మేనేజర్ శ్రీకాంత్ ధన్యవాదాలు తెలియచేసారు.

# అన్ని శాఖలు సమన్వయంతో రథసప్తమి వేడుకలు

**- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదు**
**- పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి**
**- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి రథసప్తమి వేడుకలకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సమూన్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న జరుగునున్న రథసప్తమి వేడుకల ఏర్పాటులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండ చేపట్టనున్న ఏర్పాట్ల పై సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ కు ఆలయ ఈవో డి.ఎల్.వి.రమేష్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అరసవిల్లి రథసప్తమి వేడుకలు నిర్వహించాలని చెప్పారు. క్యూలైన్లు, ప్రసాదాల పంపిణీ తదితర చర్యలు చేపట్టాలని, పాలు, బిస్కెట్లు, మంచినీరు అందించే ప్రక్రియ సజావుగా జరపాలని చెప్పారు. వైద్య శిబిరాల ఏర్పాటు, ఉచిత భోజనం వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫిబ్రవరి 15వ తేదీ అర్ధరాత్రి నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయని, ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని పేర్కొన్నారు. రథసప్తమి దృష్ట్యా దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. నిరంతరం విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని అలాగే ముందస్తు జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని, భక్తులకు నిరంతరం అందుబాటులో త్రాగు నీరు అందించే చర్యలు చేపట్టాలని, వికలాంగులు, వృద్ధుల కోసం వీల్ ఛైర్స్ ఏర్పాటుచేసి అవి ఎక్కడ అందుబాటులో ఉన్నాయో తెలిపే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం సీసీ కెమెరాలు పని చేసేలా చూడాలని, కమాండ్ కంట్రోల్ రూమ్ లో రెవిన్యూ, దేవాదాయశాఖకు సంబంధించిన సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. 80ఫిట్ రోడ్లో భక్తుల వాహనాల పార్కింగ్ కి అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.ఎ అన్ని శాఖలు సమన్వయంతో విధులు నిర్వహించి రథసప్తమి వేడుకలు పండగ వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. భక్తులకు ఆసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చూడాలని, పుష్కరిణి పరిసరాల్లో లైటింగ్ ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జి .అర్.రాధిక, కార్పొరేషన్ కమీషనర్ తమీమ్ అన్సారియ, జిల్లా అటవీ శాఖాధికారిణి నిషాకుమారి, డిఆర్ఓ గణపతి రావు, ఆర్.డి.ఓ, సి.హెచ్ రంగయ్య, ఎండోమెంట్ ఆర్జెసి విజయకుమార్, సహాయ కమిషనర్ డి.వి.వి.ప్రసాద్ పట్నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి మీనాక్షి, ట్రాఫిక్ సి.ఐ అవతారం, పంచాయతీ, మత్స్య శాఖ, అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డు నుండి భారీగా టిడిపిలో చేరికలు

**పలాస, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** టిడిపిలో జోష్ పెరిగింది. టిడిపి పై నమ్మకంతో పెద్దయెత్తున చేరికలు పర్వం కొనసాగుతోంది. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 12వ వార్డు నుండి మాజీ ఎంపిటిసి మీల జోగారావు, మాజీ కౌన్సిలర్ మర్రి రోజా, మర్రి వేణు, మాజీ కౌన్సిలర్ దుబ్బ చిన్నమ్మతో 100 మంది తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీని గెలిపించ్చునేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌతు శిరీష మాట్లాడుతూ అందరికీ సముచిత గౌరవం ఉంటుందని, టిడిపి పై ప్రజల్లో నమ్మకం పెరిగిందని, రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం తెదేపాతోనే సాధ్యమని పేర్కొన్నారు. కొద్దినెలల్లో టిడిపి ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈమెతో పాటు రాష్ట్ర కార్యదర్శి బాబురావు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కామేశ్వరరావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, నవీన్, గాలి కృష్ణారావు, అంబటి కృష్ణమూర్తి, చక్రధర్,రవిశంకర్, సూర్యనారాయణ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# నరసన్నపేట శంఖారావం సభలో ఎంపి రామ్మోహన్ నాయుడు

**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే నరసన్నపేటలో పసుపు జెండా ఎగరడం ఖాయమని అన్పిస్తోంది.యువగళం మన ప్రాంతానికి వస్తుందని అందరం ఎంతో ఆశతో ఎదురుచూశాం, చంద్రబాబు అరెస్టు కారణంగా ఇక్కడకు రాలేకపోయారు.ప్రతి కార్యకర్తకు భరోసా ఇచ్చేందుకే శంఖారావం సభతో యువనేత లోకేష్ మన ముందుకు వచ్చారు.శంఖారావంతో రాష్ట్రానికి పట్టిన తుప్పు, పీడ, శని వదలిపోవాలి. టిడిపి-జనసేన కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి. ప్రాణాలు పణంగా పెట్టిన కార్యకర్తలు నరసన్నపేట నియోజకవర్గంలో ఉన్నారు. 2014-19 నడుమ చంద్రబాబు రేయింబవళ్లు పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారు.చంద్రబాబు సహకారంతో 180కోట్లతో సారవకోట వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుచేసుకున్నాం. బుడితి వద్ద వాటర్ స్కీమ్ ఏర్పాటుచేసుకున్నాం.టిడిపి హయాంలో కోట్ల రూపాయలు ఖర్చుచేసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాం.తర్వాత వచ్చిన వ్యక్తి, డిప్యూటీ సిఎంగా చేసిన వ్యక్తి ఒక్క పని కూడా చేపట్టలేదు.అయిదేళ్లుగా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. మనం కట్టిన బిల్డింగులకు సిగ్గులేకుండా రంగులు వేసుకున్నారు.నరసన్నపేటను కబ్జాల్లో మాత్రమే ముందువరసలో నిలిపారు, చెరువులను కూడా మింగేస్తున్నారు.ఈ అక్రమార్కులకు అడ్డుకట్ట వేయడానికి టిడిపి-జనసేన ప్రభుత్వం రావాలి.జగన్ పాలనలో ఎపి వాళ్లం అని చెప్పుకోవాలంటే సిగ్గుపడాల్సిన పరిస్థితి ఉంది, రాజధాని ఏదంటే చెప్పుకోలేని దుస్థితి కల్పించారు.మళ్లీ రైతురాజ్యం రావాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలి.మత్స్యకారుల సంక్షేమానికి పునాది వేసింది విశ్వవిఖ్యాత ఎన్టీఆర్ గారు. మన ప్రభుత్వం వచ్చాక వారికి గతంలో మాదిరి సంక్షేమ కా ర్యక్రమాలన్నీపున: ప్రారంభిస్తాం. ఈ అరాచక ప్రభు త్వాని కి బుద్ధి చెప్పి, రాష్ట్రాన్ని కాపాడు కోవాల్సిన అవసరం ప్రజలపై ఉంది. ఇప్పుడు మన పాస్ బుక్ లపై ఆయన ఫోటో వేసుకుంటు న్నాడు, ఆరోజు ము ద్దులు పెట్టి ఇప్పుడు పిడిగదుద్దులు గుద్దుతున్నాడు. మళ్లీ గెలిపిస్తే మీ ఆస్తులు కూడా నావేనని అంటా డు. కల్తీసారా సాగి రాష్ట్రంలో 40వేలమంది అమాయక ప్రజలు బలయ్యారు. ఎ1 సిఎంగా ఉంటే రాష్ట్రాలు బతుకుతా యా?స్పెషల్ కోర్టులు పెట్టి జగన్ లాంటి దుర్మార్గులను శిక్షించాలని పార్లమెం టులో కోరాను. యర్రన్నాయుడు ఎంతో ప్రీతి పాత్రమైన నియోజకవర్గం నరసన్న పేట, నియోజక వర్గ అభివృద్ధికి నేను కట్టుబడి ఉంటా.టిడిపిలో కార్యకర్తకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదు, ఎవరు కష్టపడి పనిచేస్తే వారికి నారా లోకేష్ తప్పనిసరిగా న్యాయం చేస్తారు.రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ లకు అందరం సంఘీభావం తెలియజేయాలన్నారు.



# విజయ శంఖారావానికి కార్యకర్తలు తరలి రావాలి

**పాలకొండ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నేడు పాలకొండ-వీరఘట్టంలో జరగనున్న విజయ శంఖారానికి కార్యకర్తలు తరలి రావాలని తెలుగు దేశం పార్టీ నేతలు పిలుపునిచ్చారు. సోమవారం శంఖారావం సభ ఏర్పాట్లు స్థలం నుంచి తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు కిమిడి కళావెంకటరావు, అరుకు నియోజకవర్గ సభ్యులు కిడారి శ్రవణ్ కుమార్, పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణలు మాట్లాడారు. మద్యపాన నిషేదం అని చెప్పి.. మధ్యాంధ్ర ప్రదేశ్‌గ మార్చేశారని ఎద్దేవా చేశారు. నవరత్నాల్లో ఇదొక రత్నం .. ప్రజలపాలిట గ్రహణంగా తయారైం దని కళావెంకటరావు అన్నారు. జగన్ రెడ్డి అబ్ధాలతో అన్ని వర్గాలు ప్రజలు విసుగు పోయారని, ప్రజలు ఓటు హక్కు ఆయుధంతో వైసీపీ ప్రభుత్వాన్ని అంధ్రను నుంచి తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. నవరత్నాలు పథకాలన్ని నవగ్రహణాలగా తయారయ్యాయని, వీటిని ప్రజలు గమనించారన్నారు. ప్రజలకు తమ హక్కులను స్వచ్ఛందంగా వినియోగించుకోవడానికి వీల్లేకుండా జగన్ రెడ్డి వ్యవస్థను తయారు చేశారన్నారు. తెదేపా ఇన్‌చార్జ్ నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ శంఖారావం సభకు 30 వేలు మంది జనాభా స్వచ్ఛందంగా హాజరుకానున్నట్లు అంచనాలు ఉన్నాయ న్నారు. శంఖారావం సభ విజయోత్సవ సభకు శుభసూచికం కానునన్నారు. జనసేన నాయకులు నిమ్మల ఇబ్రం మాట్లాడుతూ జగన్ రెడ్డి గిరిజనులకు మోసం చేశారని, ఓటు ద్వారా జగన్ రెడ్డి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు గండి రామినాయుడు, కర్నేన అప్పలనాయుడు,



జనసేన నాయకులు గర్భాణ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. శంఖారావం సభ ఏర్పాట్లను కిమిడి కళావెంకటరావు దగ్గరుండి పర్యవేక్షించారు. కార్యకర్తలకు, సభకు హాజరుకానున్న ప్రజానీకానికి, అతిధులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు. మరో 70 రోజుల్లో విజయోత్సవ సభకు నిర్వహణకు ఇప్పటి నుంచే బాధ్యత, ఉత్సాహంగా పని చేయాలన్నారు. ఈ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.

# అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేయాలి

## జీవో కాపీలను దగ్ధం చేసిన యుటిఎఫ్



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వర్గాలు ఎన్నో పోరాటాల ఫలితంగా రాష్ట్రంలో రద్దు చేయబడిన అప్రెంటిస్ విధానాన్ని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం పునరుద్ధరించడానికి వ్యతిరేకిస్తూ మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించిన డీఎస్సీ నోటిఫికేషన్ లో మరలా తిరిగి పాత పద్ధతి లో అప్రెంటిస్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఈ దుర్మార్గమైన విధానాన్ని వెనక్కి తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి డిమాండ్ చేశారు. దీనికి నిరసనగా నరసన్నపేట మండల ఎమ్మార్సీ కేంద్రం వద్ద యుటిఎఫ్ నరసన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో జీవో కాపీలను దగ్ధం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీరామమూర్తి,మండల శాఖ ప్రధాన కార్యదర్శి కె ఆదినారాయణ, మండల కార్యదర్శి ఐ రామారావు, పి పెద్దవాడు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## శంఖారావంలో సభలో

# టిడిపి ఇన్ చార్జి బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:** సైకోపాలనకు చరమగీతం పాడేందు కే యువనేత నారా లోకేష్ శంఖారావం యాత్ర. పార్టీని విజయతీరాలకు నడిపే విజనరీ లీడర్ మన లోకేష్ మనం ప్రారంభించిన పనులను పూర్తిచేయలేని దౌర్భా గ్యస్థితిలో ఇక్కడ మంత్రి ఉన్నారు. మనం కట్టిన బ్రిడ్జిలకు ఉప ముఖ్యమంత్రి రిబ్బ న్ కట్ చేసుకుంటున్నాడు.రైతుల కష్టాలు పట్టని పనికిమాలిన సర్కారు వైసిపి ప్రభుత్వం. చిల్డ్రన్ పార్కును కబ్జాచేయడానికి కూడా వైసిపి దౌర్భాగ్యులు వెనుకా డటం లేదు.రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు చంద్రన్న ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటున్నారు.టిడిపి హయాంలో ప్రారంభించిన పనులను పూర్తిచేయలేని దద్దమ్మ ప్రభుత్వం అధికారంలో ఉంది. అవినీతిపరులైన పాలకులకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది, ప్రజలు సిద్ధంగా ఉండాలి.నేను శాసనసభ్యు డిగా ఉన్నపుడు నియోజకవర్గ అభివృద్ధి కోసమే నా అధికారాన్ని ఉపయోగించా ప్రజలతో కలిసి తిరిగి ప్రజలే కుటుంబం అనుకోని పని చేశాను. అని రమణమూర్తి అన్నారు.

# ప్రధానోపాధ్యాయుల సమావేశం



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశము సోమవారము మండల విద్యాశాఖ అధికారులు అధ్యక్షతన మండల విద్యాశాఖ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రధానోపాధ్యాయులకు పాఠశాలలో నిర్వహించవలసిన అన్ని రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా కచ్చితంగా రికార్డులు ఉండాలని, పాఠశాల నిర్వహణ పనితీరు మెరుగుపరుచుకోవాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం నిర్వహించాలని, పిల్లల విద్యా సామర్థ్యాల మెరుగుదలకు ప్రధానోపాధ్యాయులు బాధ్యత కలిగి ఉండాలని, ఉపాధ్యాయులను పర్యవేక్షించి మెరుగైన బోధనకు ప్రేరేపించాలని సూచించారు. ఈ సమావేశం లో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, రెండవ మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు, నరసన్నపేట మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులకు అవగాహన

## ఎస్సై జనార్ధన్ నాయుడు



**వంగర, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహనదారులు, ఆటోలు నడిపే డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు అన్ని కలిగి ఉండాలని నడిపే బండ్లకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ద్విచక్ర వాహనం నడిపే వారు ప్రాణ రక్షణ కొరకై తప్పనిసరిగా హెల్మెట్ తప్పక ధరించాలని ఆయన అన్నారు. సోమవారం నాడు వంగర మండలం ఎం సీతారాంపురం గ్రామ సమీపంలో రోడ్లపై నడిపే వాహనదారులకు తనిఖీలు నిర్వహించారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే

# కఠిన చర్యలు సీఐ తిరుమలరావు

**రామభద్రపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ తిరుమలరావు హెచ్చరించారు స్థానిక పోలీస్ స్టేషన్ విలేకరితో మాట్లాడుతూ త్వరలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటినుంచి ఇప్పుడు నుంచే ఎన్నికల ప్రశాంతంగా జరిగినట్లు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు మండలంలో రామభద్రపురం రొంపిల్లి కొట్టక్కి బూ సా య వ ల స అరి క తోట కొండకెంగువ గ్రామాలు అత్యంత సత్తయ గ్రామాలుగా గుర్తించినట్లు అన్నారు రాజకీయ నాయకుల పార్టీలపై 107 బైండ్ కేసులు ముందుగా నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్లు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు అదే రాంబద్రపురంలో ట్రాఫిక్ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ సమావేశంలో ఎస్సై జ్ఞాన ప్రసాదు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్య శ్రీకాకుళం

# అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ జాతర



**నరసన్నపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** 14 గ్రామాల్లో రూ . 12 కోట్ల 50 లక్షలతో ఉదయం నుంచి సాయంత్రం వరకు.. రోడ్లు సచివాలయాలు... రైతు భరోసా కేంద్రాలు... ఇంటి ఇంటికి కుళాయిలు..విలేజ్ క్లినిక్ లు ప్రారంభోత్సవాలు. చిక్కాల వలస గ్రామంలో.. రూ.25 లక్షలుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయం భవనాన్ని అలాగే మామిడి వలస జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 23.50 లక్షలతో ఇంటింటి కొలాయి, పథకాలను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమం త్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఉర్లాం గ్రామంలో రూ. 25 లక్షలుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సచివాలయం భవనం ప్రారంభం. అలాగే జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా 78 లక్షలతో ఇంటింటి కొలాయి, పథకాలను శంకుస్థాపన చేపట్టారు. గోకయ్యవలస గ్రామంలో.. రూ. 20 లక్షలుతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు ప్రారంభించారు. మడపాం కొత్తపేట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ. 40.50 లక్షలతో ఇంటింటికి కొళాయి పథకాన్ని ప్రారంభించారు.లి లిమడపం గ్రామంలో రూ. 60.70 లక్షలతో జలజీవన్ మిషన్ లో బాగంగా ఇంటింటి కొళాయి పథకాన్ని ప్రారంభించారు. తామరాపల్లి గ్రామంలో రూ. 20.80 లక్షల నిధులతో నిర్మించిన వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ని ప్రారంభించారు. జమ్ము గ్రామంలో రూ. 21.80 లక్షల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం... మరియు జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా రూ.33.60 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఇంటింటికి కొళాయి పథకాన్ని ప్రారంభించారు. అదేవిధంగా రావాడపేట గ్రామంలో 28.80 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఇంటింటికి కొలాయి పథ కం అలాగే శివరాంపురం గ్రామంలో 25.60 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన ఇంటింటికి కొలాయి పథకాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు ఎంపీపీ ఆరంగి మురళీధర్ జెడ్పీటీసీ చింతు రామారావు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, పిఏసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు లుకలాపు రవి, ఉపాధ్యక్షులు బగ్గు రమణయ్య, అటవీ శాఖ డైరెక్టర్ బొబ్బాది ఈశ్వరరావు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, తోపాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పనులను ఏపివో పరిశీలన



**వంగర, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మండలంలోని ఓనె అగ్రహారం గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కూలీలు చేస్తున్న పనులను ఏపీఓ ఎం.సత్యవతి సోమవారం నాడు పరిశీలించారు. అనంతరం ఆమె కూలిపనలను చేస్తున్న వారికి ఆమె పలు సూచనలు చేస్తూ కూలీలు ప్రతి రోజు కొలత ప్రకారం పనులు చేస్తే ప్రతి ఒక్కరికి 250 రూపాయల వరకు తమ అకౌంట్లో పడుతుందని వారికి సూచించారు. అదేవిధంగా కూలీలు ఉపాధి హామీ పనులు చేస్తేనే వారిని హాజరు పట్టికలో హాజరు వెయ్యాలని, పనులకు రాని వారి కి హాజరు వెయ్యారాదని పిల్డ్ అసిస్టెంటును ఆమె ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలకు డబ్బు చెల్లింపునకు జాబ్ కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, పోస్టాఫీసు ఖాతా అనుసంధానం తప్పని సరిగా చేయాలన్నారు.అర్హులైన వారందరూ పనులకు వచ్చేటట్లు చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ ను ఆదేశించారు.

## జగన్నాథ వలసలో జలజీవన

# మిషన్ పనులు పరిశీలన



**తెర్లాం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గోపాల వలస పంచాయితీ జగన్నాథ వలస లో జరుగుతున్న జల జీవన్ మిషన్ పనులు ఆర్ డ బ్ల్యు ఎస్ జే. ఈ శ్రీనివాస రావు సోమవారం పరిశీలించారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు కృషితో మంజూరు చేసిన 67, లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేయిస్తున్న ఇంటింటి కుళాయి పనులను సర్పంచ్ ప్రతినిధి జి వెంకట రావు పంచాయితీ సెక్రటరీ మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను జె. ఇ. శ్రీనివాస రావు పర్యవేక్షణ జరిపి సంతృప్తి వ్యక్తం చేశారు. గత పాతికేళ్ల నుంచి తాగునీటికి వెతలు చెందుతున్న ఆగ్రామ ప్రజలకు ఊరట నిచ్చే విధంగా సర్పంచ్ ప్రతినిధి జి వెంకట రావు అభివృద్ధి కార్య క్రమాలు నిర్వహించి జిల్లా అధికారుల దృష్టి లో మంచి స్థానం సంపాదించుకున్నందుకు అటు గ్రామస్తులు ఇటు అధికార అనధికార లు ఆనందం వ్యక్తం చేయడం విశేషం. .ఇక ఆగ్రామానికి తాగునీటి కష్టాలు తీరినట్టే . అధికారుల అండ దండ లతో ను ఎమ్మెల్యే ఎస్ వి చిన అప్పల నాయుడు కృషి వలన ఈనాడు ఆ పంచాయితీ ఆదర్శంగా నిలిచింది దని పలువురు కొనియాడుతున్నారు. కార్య క్రమంలో వారితో పాటు అదికారులు అన ధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలి

## బొబ్బిలి నియోజకవర్గం టిడిపి పార్టీ ఇన్చార్జి బేబీ నాయన, మాజీ ఎమ్మెల్యే తెంటు



**బాడంగి, జనవరి 12, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీన బాడంగి లోని జాతీయ రహదారి ప్రక్కన బిఎస్ఎన్ఎల్ టవర్ ఎదురుగా నిర్వహించే టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం బహిరంగ సభను 100% విజయవంతం చేయాలని బొబ్బిలి నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జ్ బేబీ నాయన, టిడిపి పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మం నాయుడు లు అన్నారు సోమవారం బాడంగి మండల టిడిపి పార్టీ కార్యాలయంలో తెర్లాం, బాడంగి మండలం ల టిడిపి నాయకుల సమావేశంలో బేబీ నాయన మరియు తెంటు లక్ష్మం నాయుడు లు మాట్లాడుతూ టిడిపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 14వ తేదీన బాడంగి వస్తున్నారని ఈ కార్యక్రమంను 100%విజయవంతం చేయాలని తెర్లాం, బాడంగి మండలం ల టిడిపి పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, అభిమానులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు అన్నారు తెర్లాం,బాడంగి మండలం నుండి 16,000 మంది కంటే ఎక్కువమంది టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల ను తీసుకురావాలని వారికి కావలసిన ప్రయాణ సౌకర్యాలపై బస్సులు ఆటోలు లారీలు ట్రాక్టర్లు ద్విచక్ర వాహనాలపై సమీక్ష సమావేశంలో చర్చించారు రెండు మండలాల నుండి పదహారువేల మందికిపైగా బాడంగి తరలి రావడానికి ప్రణాళికలు రచించుకున్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు బాడంగి, తెర్లాం మండలం ల టిడిపి పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు, నర్సుపల్లి వెంకట నాయుడు టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు నర్సుపల్లి వెంకటేశ్వరరావు టిడిపి పార్టీ మండల కార్యదర్శి ఎల్ సత్యం మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ బి జగన్నాథం నాయుడు సర్పంచ్ తెంటు చిరంజీవి రావు బీసీ సాధికారత విజయనగరం పార్లమెంటరీ నాయకులు కొల్లి అప్పలనాయుడు బాడంగి,తెర్లాం మండలంలోని టిడిపి పార్టీ మాజీ,తాజా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులుతదితరులు పాల్గొన్నారు

# ఫ్లైఓవర్ పై నిలిచిన వాహనాలు



**బొబ్బిలి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఆర్టీసీ బస్సు, లోడ్ లారీ బ్రేక్ డౌన్ అయ్యి ఆగిపోవడంతో బొబ్బిలి ఫ్లైఓవర్ మీద ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ మేరకు సోమవారం ఉదయం 8 గంటల సమయంలో వాహనాలు నిలిచిపోవడంతో పలు వాహనదారులు, ప్రయాణీకులు పలు ఇబ్బందులు గురయ్యారు. అనంతరం పోలీసులు అక్కడకు చేరుకుని ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# నేడు ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం

**బొబ్బిలి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమము రేపు అనగా 13.2.2024 ఉదయం 10 గంటలకు అలజంగి 2 సచివాలయం నందు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ పి. రవికుమార్ సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులు, సిబ్బంది, ప్రజలు విజయవంతం చేయాలని కోరారు.

# విజయనగరం

# రోడ్డు ట్రాన్స్ పోర్టు సమ్మెను జయప్రదం చేయండి

## : సిఐటియు



**బొబ్బిలి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** బొబ్బిలి లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీసులో రౌండ్ టేబుల్ సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఫిబ్రవరి 16 మోటార్ వాహనాలు సమ్మె జరపాలని తీర్మానించారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యదర్శి గోనా భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ పులప శ్రీను ఆటో యూనియన్ నాయకులు జయరాం రామ్ నాయుడు మాట్లాడుతూ తన సొంత కాళ్ళ మీద బ్రతుకుతున్న ట్రాన్స్పోర్ట్ కార్మికులు పై మోడీ, జగన్ ప్రభుత్వాలు దొంగ దెబ్బతీస్తున్నాయని అన్నారు. మోటార్ వాహనాలపై 700 నుండి 15 వేల వరకు ఫిట్నెస్ సర్టిఫికేట్ భారం వైసిపి ప్రభుత్వం సంవత్సరానికి 1000 కోట్లకు పైగా భారం వేసిందని అన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ల ప్రక్రియ ప్రైవేటు వాళ్లకు ఇచ్చేయడానికి ప్రభుత్వం సిద్ధమైందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఐపీసీ సెక్షన్ 304(ఎ) రద్దుచేసి 106(1)(2) 2 ఏళ్ల శిక్ష ఐదేళ్లకు పెంచిందని అన్నారు. ఇది డ్రైవర్ల మేడకు ఉరితాడు లాంటిదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16 రవాణా సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

# బిజెపి విధానాలకు మద్దతు ఇస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేనను ఓడించండి

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు

**బొబ్బిలి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** బిజెపి విధానాలకు మద్దతు ఇస్తున్న వైసీపీ, టీడీపీ, జనసేన ఓడించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపికు ప్రాతినిధ్యం లేనప్పటికీ అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేనలు బిజెపి విధానాలను సమర్ధిస్తున్నాయని విమర్శించారు. బిజెపి మతోన్మాద విధానాలను అమలు చేసి కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా చట్టాలను చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ప్రత్యేక ప్యాకేజి, రైల్వే జోన్ ఇవ్వకపోయినా వైసీపీ,టీడీపీ,జనసేన నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్రంలో ఒకరిపై ఒకరు దుర్భాశలాడుకుంటున్న వైసీపీ,టీడీపీలు ఢిల్లీలో బిజెపితో చెలిమి చేసి ప్రజల ప్రయోజనాలకు నష్టం చేస్తున్నాయని విమర్శించారు. విశాఖ స్టీల్ పరిశ్రమను అమ్మేస్తున్న ప్రశ్నించడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిను,



బిజెపికు మద్దతు ఇస్తున్న వైసీపీ,టీడీపీ,జనసేనను ఓడించాలని కోరుతూ ఈనెల 20న విజయవాడలో జరగనున్న బిజెపి వ్యతిరేక, లౌకిక పార్టీలు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఆయనతో సిపిఎం జిల్లా నాయకులు పి.శంకరరావు, ఎస్.గోపాలం ఉన్నారు.

# పారిశుధ్య పనులను సకాలంలో పూర్తి చెయ్యాలి



**చీపురుపల్లి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** పట్టణంలో నిర్వహిస్తున్న పారిశుధ్య పనులను సకాలంలో పూర్తి చెయ్యాలని జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రాజ్ మండల స్థాయి అధికారులకు ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. చీపురుపల్లి గ్రామ పంచాయితీ అభివృద్ధి పనులు, ప్రత్యేక పారిశుధ్య పనులపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మండల అధికారులు, నాయకులు, మేజర్ పంచాయతీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి పట్టణం లో 10 రోజుల్లో పారిశుధ్య పనులను పూర్తి చేసి చీపురుపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి అని ఆదేశించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా చీపురుపల్లి సచివాలయం-5 పరిధిలో శెగిడి వీధి, పాతకుమ్మరి వీధి, రెల్లివీధి, అడ్డూరివీధి లో పారిశుధ్య పనులు ప్రారంభించారు. కాలవలు పూడిక తీత, రోడ్లు శుభ్రపరచే కార్యక్రమంలో పనులకు ఆటంకం కలగకుండా కాలువ దాటి అక్రమ కట్టడాలు ఏవి ఉన్నా, అనవసరమైన మొక్కలు, వృధాగా మట్టి దిమ్మలు ఉన్నా తొలగించి వేయాలని సిబ్బందిని ఆదేశించారు. పర్యటనలో సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైసీపీ నాయకులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, పతివాడ రాజారావు, యువ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, ఈవోపీఆర్డి అన్నపూర్ణ దేవి, పంచాయతీ సెక్రెటరీ, శానిటరీ ఇన్స్పెక్టర్ వేణుగోపాలరావు, ఎంపిటిసి గెరిడి రామదాసు, కోరుకొండ దాలయ్య, ముల్లు పైడిరాజు, వార్డ్ మెంబర్లు కుప్ప రాంబాయి, రౌతు పైడి రాజు, అలిగి శ్రీనివాసరావు, ఇప్పిలి తిరుమల, ప్రభాత్ కుమార్, కరణపు ఆది, మీసాల సీతారాం, మొండేటి శ్రీనివాస రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాయకత్వ లక్షణాలు పటిష్టం కావాలి

## రోటరీ డిస్ట్రిక్ట్ 3020 డి జి ఇ వెంకటేశ్వర రావు



**బొబ్బిలి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** పటిష్టమైన నాయకత్వం తోనే అంతర్జాతీయ రోటరీ సంస్థ శక్తివంతంగా సమాజానికి సేవాలందించగలదని రో టరీ డిస్ట్రిక్ట్ 3020 డిజిఇ డా.వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు బొబ్బిలి రోట రీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టిబిఆర్ కన్వెన్షన్ లో నిర్వహిస్తున్న రోటరీ డిస్ట్రిక్ట్ 2024 - 25 ఆరు జిల్లాల శిక్షణా సెమినార్ రెండవ రోజు ముగింపు కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు, రీజినల్ చైర్ తూముల కార్తిక్ నిర్వహించారు. ఈ సెమినార్ లో డా వెంకటేశ్వర రావు, పిడిజి భాస్కర రామ్, పిడిజి విశ్వనాథ్, జిల్లా కార్యదర్శి రవి మండ రోటరీ నాయకత్వం- పటిష్టం...ప్రపంచ సమస్యలు...రోటరీ పాత్ర, అనే విషయాలపై సెమినార్ ను నిర్వహించారు. అనంతరం పూర్వ జిల్లా గవర్నర్‌లను బొబ్బిలి రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. రెండురోజుల జిల్లా సెమినార్ ను విజయవంతం చేసిన రోటరీ సబ్యులకు ముఖ్యంగా అధ్యక్షులు జె సి రాజు, తూముల కార్తిక్, ఎస్ .శ్రీనివాసన్ చంద్ర కిషోర్, జి. శ్రీనివాసరావు, శ్రీ హరిలను అభినందించారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు సిహెచ్ జె ప్రవీణ్, సజ్జ అప్పల రాజు, శంకర రావు, చంద్ర మౌళి, కృష్ణ మోహన్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ శంఖారావం సభను భారీగా విజయవంతం చేయండి

## : మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** శృంగవరపుకోట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లక్కవరపుకోట మండల కేంద్రంలో ఉన్న లిశృంగవరపుకోట నియోజకవర్గ తెదేపా ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారిలి మరియు రాష్ట్ర ట వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి , ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ సారథ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫిబ్రవరి 17 శనివారం, సోంపురం జంక్షన్ లేఔట్ లో జరగబోయే శంఖారావం సభకు విచ్చేస్తున్నారని ఈ సభను విజయవంతం చేయాలనీ మాజి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు సోమవారం ఎల్ కోట పార్టీ కార్యాలయములో జరిగిన ముఖ్య నాయకులతో లలిత కుమారి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడు తూ తెలుగుదేశం పార్టీ కి శృంగవరపుకోట నియోజకవర్గం కంచుకోట గా ప్రసిద్ధి చెందినదని కనుక నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి వరకూ గల వివిధ హోదాల్లో ఉన్న టీడీపీ నాయకులు అందరూ శృంగవరపుకోట నియోజకవర్గం టీడీపీ కి అడ్డా అనే విధంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేసి ఆ మాట నిజం చేయాలన్నారు. వేపాడ మండలం, ప్రతీ గ్రామం నుండి 100 మందిని వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ తీసుకోని వస్తారని అన్నారు. ముఖ్యంగా సభకు అన్ని గ్రామాల నుండి ఎక్కువగా యువతను తీసుకోని రావాలని, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లతో పాటుగా కుటుంబ సాధికార సమితి సభ్యులను నారా లోకేష్ కలిసి వారితో సమావేశం అవుతారన్నారు . కనుక తప్పనిసరిగా లోకేష్ పాల్గొనే శంఖారావం సభను భారీగా విజయవంతం చేయాలని టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వేపాడ మండల ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణ మూర్తి, ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ, విశాఖ టీడీపీ పార్లమెంట్ వెలమ సాధికార సమితి కన్వీనర్ లాలం అర్జునరావు, మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, శృంగవరపుకోట మండల పార్టీ జీ.ఎస్.నాయుడు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంఛార్జ్ లు వేపాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పార్వతీపురం

# నాణ్యమైన మందులు లభిస్తాయి : ఎమ్మెల్యే



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ప్రభుత్వపరంగా ఎటువంటి కల్తీ లేకుండా, నాణ్యమైన ఔషధాలను విక్రయించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం చొరవతో నూతనంగా ప్రారంభించిన మందుల దుకాణం పట్టణవాసులకు ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే జోగారావు ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం పట్టణ శివారులోని రాయగడ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి జన ఔషధ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ నిర్వహణ అంతా పట్టణ వ్యవసాయ పరపతి ప్రాథమిక కేంద్రం ద్వారా జరుగుతుందని సరసమైన ధరలకే ఔషధాలు లభిస్తాయని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని శాఖలు ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు కాపరపు సత్యనారాయణ సొసైటీ కార్యదర్శి నారాయణరావు ఉన్నారు.

# విశాఖ రేంజ్ డీఐజీను కలిసిన ఎస్పీ



**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** విశాఖ రేంజ్ పోలీస్ డిఐజిగా బాధ్యతలు చేపట్టిన విశాల్ గున్ని నోమన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శాఖ పరంగా మర్యాదపూర్వకంగా కలుసుకొని అభినందనలు తెలిపారు. సోమవారం విశాఖ డిఐజి కార్యాలయంలో నూతన బాధితుల చేపట్టిన విశాల్ గున్ని కలిసి శాంతిభద్రతలపై చర్చించారు. మన్యం జిల్లా ఎస్పీ తో పాటు విజయనగరం ఎస్పీ దీపిక పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు.

# సభా స్థలాన్ని పరిశీలించిన తెదేపా నాయకులు

## - ప్రతికార్యకర్త తరలి రావాలి
## - నియోజకవర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర

**పార్వతిపురం రూరల్, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర జిల్లాల్లో పార్టీ యువ నాయకులు చేపట్టిన శంఖారావం ను విజయవంతం చేసేందుకు తెలుగు దేశ కుటుంబ సభ్యులతో పాటు ప్రతి కార్యకర్త తరలిరావాలని నియోజక వర్గ ఇన్చార్జ్ బోనాల విజయ్ చంద్ర పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీన లోకేష్ పర్యటన నియోజకవర్గంలో ఉంటుందని తెలిపారు. ఇందులో భాగంగా 13వ తేదీ రాత్రి నియోజకవర్గంలో బస్ చేసి 14వ తేదీన కార్యకర్తలతో ముఖాముఖి నిర్వహిస్తారని నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నారు. ఇందుకు సంబంధించి మండలంలోని వెంకంపేట గ్రామ శివారులో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని ఆ పార్టీ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించారు. నియోజకవర్గం లోని సుమారు 20వేల మంది కార్యకర్తలు నాయకులతో లోకేష్ బాబు ముఖాముఖి నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా రానున్న ఎన్నికైన దృష్టిలో ఉంచుకొని లోకేష్ పర్యటన విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు మరింత ధైర్యంతో రానున్న రోజుల్లో ముందుకు సాగాలని విజయచంద్ర అన్నారు. సభాస్థలిను ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్సీ ద్వారపూడి జగదీష్, మాజీ ఎమ్మెల్యే



బొబ్బిలి చిరంజీవి మాస్టారు మండల పార్టీ అధ్యక్షులు చంటిబాబు, వెంకట్ నాయుడు తదితరులు పరిశీలించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు చురుగ్గా జరుగుతుండగా పోలీస్ శాఖ నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు అనుమతులు కోరారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖకు కోరారు.

# 14న పార్వతీపురంలో జాబ్ మేళా

**పార్వతీపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ఈనెల 14వ తేదీన పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఆర్ వహీదా ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో హైదరాబాదుకు చెందిన శ్రీ కృష్ణ ఫార్మసీ సంస్థ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఆలోచనతో ముందుకు వచ్చిందని దాదాపు 100 మంది యువతతో ట్రైనీ ఖాళీలను నింపేందుకు చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. శిక్షణ కాలంలో 15 వేల రూపాయల గౌరవ వేతనం అందిస్తూ శిక్షణ ఇవ్వబడుతుందని 2019 నుండి 2023 సంవత్సరాలలోపు బీఎస్సీ కెమిస్ట్రీ డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పురుషులకు అర్హత ఉందని ఆసక్తి గల అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 10 గంటలనుండి ఎంపిక కార్యక్రమం ప్రారంభం అవుతుందని ఆ ప్రకటనలో తెలిపారు.

# స్పందన అర్జీలు ఓపెన్ కాకుండా చూడాలి

## - సమగ్ర సత్వర పరిష్కారమే లక్ష్యంగా ఉండాలి
## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా, నిర్దేశం



**పార్వతీపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాము స్పందన కార్యక్రమంలో అర్జీదారులు పదేపదే అదే సమస్యపై వచ్చి వారి విలువైన కాలంతో పాటు ఆర్థిక పరిస్థితిని వృధా చేసుకోకుండా స్పందనలో వచ్చే అర్జీలు ఓపెన్ కాకుండా సకాలంలో సంతృప్తికరమైన పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ఇన్చార్జి డిఆర్ఓ జి కేశవ నాయుడు లతో కలిసి స్పందన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో 167 అర్జీలు రాగా ఎక్కువగా వ్యక్తిగత సమస్యల పైన మరికొన్ని వ్యవస్థాపరమైన సమస్యల పైన రెవిన్యూ పరమైన లిటిగేషన్ల సంబంధిత అర్జీలు రావడం జరిగింది. కురుపాం మండలం నాయుడు గోడకు ఆర్టీసీ రాకపోకలు కల్పించాలని, జి యల్ పురం మండలం భద్రగిరి పి టి జి కి రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియామకం చేపట్టాలని, మక్కువ మండలం పాత మడవలస గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలపై వినతులు వచ్చాయి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు కలెక్టర్ రిఫర్ చేయడం జరిగింది. జిల్లాస్థాయి వివిధ శాఖల ఉన్నతాధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు సక్రమ నిర్వహణకు చర్యలు గైకొనండి

## - శాఖలు సమన్వయంతో పనిచేయాలి
## - ఇన్చార్జి డిఆర్ఓ జి కేశవ నాయుడు

**పార్వతీపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ సక్రమ పద్ధతిలో ఎటువంటి ఆటంకాలు లోటుపాట్లు జరగకుండా ఉండేలా సంబంధిత అధికారులు ముందస్తు కార్యాచరణతో చర్యలు చేపట్టాలని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్వహణ సక్రంగా సాగే విధంగా ముందుకు పోవాలని ఇంచార్జ్ డిఆర్ఓ జి కేశవ నాయుడు సూచించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా ఉన్నతాధికారులతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా ఆయా సేకలవారి రానున్న పదవ తరగతి పరీక్షల నిమిత్తము చేపడుతున్న తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని త్రాగునీటి వసతితో పాటు విద్యార్థులు అనుకోకుండా ఆరోగ్య సమస్యల బారిన పడితే తక్షణ ఉపశమన చర్యల నిమిత్తం వైద్య సేవలు అందే విధంగా సిబ్బంది అందుబాటులో ఉండాలని పరీక్షా కేంద్రాల పరిసరాలలో 144 సెక్షన్ అమల్లో ఉండాలని సూచించారు. ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వాహకులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల గ్రామాల నుండి బస్సు సౌకర్యం లేకపోతే పరీక్షాకాలంలో ప్రత్యేక బస్సుల ఏర్పాటుకు ప్రజా రవాణా శాఖ చర్యలు తీసుకోవాలని అలాగే పరీక్షా సమయంలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరంతరయంగా విద్యుత్ సరఫరా జరిగే విధంగా సంబంధ శాఖ అప్రమత్తంగా



ఉండాలని ఆదేశించారు. పరీక్షా సమయంలో విద్యార్థుల తప్పిదాలు జరగకుండా స్క్వాడ్ ఏర్పాట్లను పరీక్ష అనంతరం జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇంచార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారిని రేణు జ్యోతి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 217 పాఠశాలల నుండి 11198 మంది విద్యార్థినీ విద్యార్థులు 10 పరీక్షలకు హాజరు కానున్నట్లు వారిలో 10534 మంది రెగ్యులర్ విద్యార్థులు కాగా 664 మంది ప్రైవేట్ విద్యార్థులుగా పేర్కొన్నారు వీరి కోసం జిల్లాలో 66 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు నిర్వహణకు 600 విధుల్లో సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి టీవీఎస్ సుధాకర్ ఆర్టీవో మల్లికార్జున రెడ్డి ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సూర్య

విశాఖపట్నం మంగళవారం 13 ఫిబ్రవరి 2024

## వికసిత్ భారత్ కార్యక్రమానికి పోటెత్తిన జనం



గాజువాక, ఫిబ్రవరి 12 , మేజర్ న్యూస్:అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందిస్తూ ప్రధాని మోదీ అనేక పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేసారని దీనిపై ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని జీవీఎంసీ అడిషినల్ కమిషనర్ వర్మ,గాజువాక భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు.జీవీఎంసీ 65 వ వార్డు వికాస్ నగర్ రాజీవ్ ఇండోర్ స్టేడియం వద్ద వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని చెప్పారు.ఆయుష్మాన్ భారత్ కార్డు ద్వారా దేశ వ్యాప్తంగా ఎక్కడైనా 5 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా పొందవచ్చని చెప్పారు.మహిళాభ్యున్నతి ఏర్పాటు చేసిన పథకాల వలన ఎంతో మంది ఆర్ధికంగా నిలద్రొక్కుకోవడానికి అవకాశం కలిగిందన్నారు.ప్రతి పథకం పేదల అవసరాన్ని తీరుస్తుందని చెప్పారు.ఈ సందర్భంగా సంక్షేమ పథకాలను తెలియజేసే వివిధ స్టాళ్లను ఏర్పాటు చేశారు.వందలాదిగా జనం సభకు తరలి రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిపోయింది.కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రసాదరావు,జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ తారక్ ప్రసాద్ , ఐసీడీఎస్ అధికారిణి నీలవేణి, పోస్టల్ అధికారి శ్రీనివాసరావు,నాయకులు సోంబాబు,ఎల్లాజీరావు,పద్మ,భువనేశ్వరి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి



ఆనందపురం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్ రానున్న ఎన్నికలను , పటిష్టంగా నిర్వహించడానికి అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక భద్రత , ఏర్పాటు, చేయాలని అధికారుకు, ఎన్నికల ప్రత్యేక అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారుసోమవారం ఆనందపురం మండలం పెద్దిపాలెం గ్రామంలో , పోలింగ్ కేంద్రం 86, 87 కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ హేమంత్ కుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఇళ్ల పట్టాల పంపిణీ చేసిన భీమిలి శాసనసభ్యులు అవంతి



ఆనందపురం ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:ఆనందపురం మండలం బంటుపల్లి వారి గ్రామపంచాయతీ పరిధిలో సోమవారం భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సంక్షేమానికి అభివృద్ధికి కలిపి ఇప్పటివరకు ఎనిమిది కోట్ల 70 లక్షల రూపాయలు ప్రభుత్వం అందించిందని అలాగే పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సిసి రోడ్లు సైడ్ కాలువలు అన్నీ కూడా సకాలంలో పూర్తి చేస్తామని, జగనన్న కాలనీలో 82 మంది లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు, అలాగే మిగిలిన 82 మంది పెద్దలు కూడా ఇక్కడే ఇల్లు స్థలాలు అందిస్తామని ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని బరోసా కల్పిస్తూ జగనన్న కాలనీ స్థలంలో ఒక బోర్వెల్స్ తక్షణమే వేయించమని ఎంపీడీవో అప్పలనాయుడు కి ఆదేశించారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ చేసి, కాలనీ పరిధిలో 63 లక్షల 40 వేల రూపాయలతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి , రామాలయం వద్ద 8 లక్షల రూపాయలతో రోడ్డు పనులకు ప్రారంభం చేశారు శరవేగంగా పనులు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. స్థానిక సర్పంచ్ కోన పైడ్రాజు శ్రీను మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుంచి పంచాయతీకి ఇళ్ల స్థలాలు

## సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్ స్పెక్టర్‌గా అల్లంపల్లి ప్రవీణ్



ఆరిలోవ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: సెంట్రల్ ట్యాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్ స్పెక్టర్ గా ఆరిలోవకు చెందిన అల్లంపల్లి ప్రవీణ్ నియమితులయ్యారు. నిరుపేద దళిత కుటుంబంలో అల్లంపల్లి రాజబాబు నిర్మల దంపతులకు 1992లో జన్మించి ప్రవీణ్ ఆరిలోవ సెయింట్స్ అన్స్ స్కూల్, శ్రీకృష్ణగ్రామర్ స్కూల్ లో చదివి, ఇంటర్మీడియట్ నారాయణ కళాశాలలో ఇంజనీ రింగ్ ఎలక్ట్రికల్, ఈ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ అనిట్స్ కాలేజ్‌లో చదువుకొని ప్రతిభను సాధిం చారు. అనంతరం టాటా టెలీ సర్వీసస్ లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తూ అత్యంత ప్రతిష్టాత్మకమైన స్టాఫ్ ఎలక్షన్ కమిషన్‌లో సిజిల్%--%2019లో మినిస్ట్రీ ఆఫ్ ఢిఫిటెన్స్‌లో ఆడిటర్‌గా పనిచేశారు. ఇప్పుడు సెంట్రల్ టాక్స్ అండ్ కస్టమ్స్ ఇన్స్‌స్పెక్టర్ గా సోమవారం నియమక పత్రాన్ని అందుకున్నారు. చదువులో ప్రతిభ ను చూపి అంచలంచలగా ఎదిగిన ప్రవీణ్ ను దళిత సంఘాలు, ఆరిలోవ ప్రజలు అభినందించారు.

## జీవీఎంసీ 4వ జోన్ లో వేలంపాట నిర్వహణ

విశాఖపట్నం ఫిబ్రవరి- 12 : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ 4వ జోన్ పరిధిలో డైక్స్ ట్యాంక్, జగదాంబ, పాత బస్ స్టాండ్ ఫేజ్-2, పద్మనగర్, సూర్యాబాగ్ నందు వాణిజ్య సముదాయాలు, అంబేద్కర్ కళ్యాణ మండపం, ఎస్.వి.పి (పూర్ణ మార్కెట్), రామకృష్ణా రైతు బజార్, రెల్లివీధి (రోడ్ సైడ్) ఫిష్ మార్కెట్లు ఆశీలు కొరకు బహిరంగ వేలంపాట నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి.సన్యాసి నాయుడు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.పైన తెలుపబడిన వాణిజ్య సముదాయాలలో గల దుఖాణాలకు, కళ్యాణ మండపం, మూడు మార్కెట్లకు 3 సంవత్సరములు కాలపరిమితికి గుత్తకిచ్చుటకు గాను తేది 22-02-2024 న ఉ.గం.11.00 లకు జీవీఎంసీ 4వ జోనల్ కార్యాలయం సూర్యాబాగ్ నందు బహిరంగ వేలం నిర్వహించబడుతుందని, కావున ఆసక్తి గల వ్యక్తులు గాని, సంస్థలు గాని వేలంపాటలో నిబంధనలకు లోబడి పాల్గొనవలసిందిగా తెలియ జేయడమైనదని జోనల్ కమిషనర్ తెలిపారు.మరిన్ని వివరాలకు సంబంధిత జోనల్ కార్యాలయం నందు పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని ఆయన తెలిపారు

# ఆడుదాం ఆంధ్ర అవినీతిమయం

**అడుగడుగునా అధికార దుర్వినియోగం**

**వైసీపీ కార్యకర్తలు, వాలంటీర్లే క్రీడాకారులు**

**మంత్రి రోజా, శాప్ చైర్మన్ సిద్ధార్థరెడ్డి క్రీడాకారుల జీవితాలతో ఆడుకుంటున్నారు**

**క్రీడా మైదానాలు ప్రైవేటుకు...కోచ్ ల ఉద్వాసన**

**జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్**

విశాఖపట్నం,ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర అవినీతి కి, అధికార దుర్వినియోగానికి చిరునామాగా మారిందని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. సోమవారం ఆయన విశాఖలో పౌరగ్రంధాలయం లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇది చాల దన్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక వేత్తలు, కంపెనీలు, సంస్థ ల నుంచి సుమారు ఐదు వందల కోట్ల రూపాయల వరకూ ఆడుదాం ఆంధ్రా పేరిట దండుకొన్నారనే ఆరోపణలు వున్నాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విఫలం అని అంటున్నా నిధులు మాత్రం విచ్చల విడిగా ఖర్చు అయిపోయాయని,అవినీతి మంత్రిగా ముద్ర పడిన ఆర్ కే రోజా, పెద్ద నిజాయితీ పరుడిగా యువతకు సందేశాలిచ్చే శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డిల ఆధ్వర్యంలో అధ్వాన్నంగా ఆడదాం ఆంధ్రా ఆటలు సాగుతున్నాయని ధ్వజమెత్తారు.ప్రభుత్వ స్టేడియం లు ప్రైవేటుకు ఇచ్చేసి బయట ప్రైవేట్ స్థలాల్లో ఆటలా?ఆడుదాం ఆంధ్రా పేరిట ప్రభుత్వ క్రీడ మైదానాలను వదిలేసి ప్రైవేట్ స్థలాల్లో చాలా చోట్ల పోటీలు నిర్వహించారని,క్రీడాకారులను పక్కన పెట్టేసి వైసిపి కార్యకర్తలను, వాలంటీర్లను క్రీడాకారులుగా చూపించారని ఆరోపించారు.పలుచోట్ల బాగా రాణించిన టీం ను పక్కన పెట్టేసి స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు చెప్పిన టీములను విజేతలుగా ప్రకటించారు. మెజార్టీ ప్రాంతాల్లో క్రీడాకారులకు కనీస భోజన,వసతి సదుపాయాలు కూడా కల్పించలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక అసలు క్రీడాకారులకు చేసిందంటూ ఏమీ లేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఇంట్లో కూర్చొని పబ్జీ ఆడుకొంటుంటే మంత్రి రోజా, శాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డిలో క్రీడాకారుల జీవితాలలో ఆడుకొంటున్నారు. విశాఖలో జరుగుతున్న ముగింపు పోటీలది అదే పరిస్థితి.విశాఖపట్నంలో మూడు రోజులుగా జరుగుతున్న ఆడదాం ఆంధ్రా రాష్ట్ర స్థాయి ముగింపు పోటీల పరిస్థితి దయనీయంగా మారింది. అధికారులు, రాజకీయ నాయకులను రిసీవ్ చేసుకోవటంలో వారి మెప్పు పొందటంలో ఉన్న శ్రద్ధ నిర్వాహకులకు క్రీడా కార్ల విషయంలో లేకపోయింది.



సకాలంలో భోజనం అంద లేదని విశాఖ లో క్రీడా కారులు ఆందోళన కు దిగాల్సిన దుస్థితి దాపురించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం రోజునే బ్యాట్లు విరిగిపోయిన ఘటనలు, క్రీడాకారులు సరైన సౌకర్యాలు ఇవ్వని ఘటనలు మనం చూసాం.నిన్న చూసాము చోడవరం నియోజకవర్గం భుచ్చయ్యపేట మండలం రాజనా గ్రామం క్రీడాకారులకు ఎలా అన్యాయం చేశారో వాళ్ళ మాటలోనే తెలుస్తోంది.ఆడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీల నిర్వహణను విశాఖపట్నంలో చేస్తున్నారు మంచిదే మొదటి రోజు కనీసం క్రీడాకారులు కడుపునిండా అన్నం పెట్టలేకపోయారు కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వలేకపోయారు.120 కోట్ల రూపాయల నిధులు పెట్టుకుని కనీసం క్రీడాకారులకు పౌష్టికాహారం కూడా ఇవ్వలేరా?క్రీడాకారులకు మంచి వసతి సౌకర్యం లేదు, భోజన సదుపాయం లేదు, కనీసం వారికి మంచి క్రీడా సామాగ్రిని కూడా ఇవ్వలేదు. అలాంటప్పుడు ఆడుదాం అందరం ఎందుకు పెట్టినట్టు?ఈ పోటీలు నిర్వహిస్తున్న శాప్ అక్రమాలతో అట్టుడికి పోతుంది. ఒక క్రికెట్లో మినహా మిగతా ఏ పోటీలకు సరైన క్రీడాకారులు లేకపోయారు. వారిని వైసిపి కార్యకర్తలను వాలంటీర్లను క్రీడాకారులుగా చూపించి వారిలో విజేతలుగా ప్రకటించే ప్రాహసనం సాగుతోందా=

**కోచ్ లు లేకుండా పోటీలా**

పెద్ద మొత్తంలో 120 కోట్ల రూపాయలతో పోటీలు నిర్వహించినప్పుడు ప్రభుత్వం పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. క్రీడా మైదానాలను అభివృద్ధి పరచాలి. సమర్థులైన అర్హతలు ఉన్న కోచ్ లను నియమించి క్రీడాకారులకు శిక్షణ ఇప్పించాలి. అసలు కోచింగ్ లేకుండా క్రీడాకారులకు శిక్షణ లేకుండా నియమ నిబంధనలు తెలియకుండానే పోటీలు జరిగిపోతున్నాయి. శాప్ గుర్తింపు పొందిన కోచ్ లకు చాలాకాలంగా కనీస వేతనాలు అందడం లేదు.

**క్రీడా మైదానాలు ప్రైవేటుకు**

ఆంధ్ర పోటీలు 120 కోట్ల తో నిర్వహిస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కొన్ని లక్షల రూపాయల కోసం రాష్ట్రంలో క్రీడా మైదానంలో అన్నిటిని ప్రైవేట్ పరం చేసేసింది. అంటే ఆటలాడుకోవాలన్నా, వ్యాయామం చేయాలన్న, కనీసం వాకింగ్ చేయాలన్న ఫీజు చెల్లించాలి. ముందు చూపు లేకుండా క్రీడా మైదానం ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి క్రీడలకు తీరని ద్రోహం చేసి ఆడదాం ఆంధ్ర పేరిట పోటీలు నిర్వహించడం అంటే ప్రభుత్వ నిధులను పూర్తిగా దుర్వినియోగం చేయటమే. నిధుల దుర్వినియోగంపై పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నందున ఈ వ్యవహారం పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. నిధుల దుర్వినియోగం ,నకిలీ క్రీడాకారులు వ్యవహారం , జరగని పోటీలు జరిగినట్టు చూపించటం వంటి వ్యవహారాలన్నిటిపై విచారణ జరిపి నివేదిక బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. వందల కోట్ల తో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా ఖర్చులపై ఆడిట్ జరిపి నివేదికను బహిరంగ పర్చాలని డిమాండ్ చేస్తున్నాం. జాబ్ క్యాలెండర్ పేరు చెప్పి... సాక్షి క్యాలెండర్ ఇచ్చి నాలుగు లక్షల మంది నిరుద్యోగులను రోడ్డుపాలు చేసి, దగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులను ఆటాడుకుందాం రా అని పిలుస్తున్నారు.పరిపాలన వదిలి పబ్జి గేమ్ ఆడుకునే సీఎంకు ఇంతకంటే మంచి ఆలోచనలు ఏం వస్తాయి?సీఎం కూడా ఉన్న 72 మంది సలహాదారులు... ఇంతకంటే గొప్పగా ఏ సలహా లు ఇస్తారు?జగన్ మోహన్ రెడ్డిని సూటిగా అడుగుతున్నాను ఐదేళ్ల పాలనలో ఎన్నికల ముందు సంవత్సరం ఇప్పుడే ఎందుకు గుర్తొచ్చింది ఆటాడుకుందాం రా అని పిలుస్తున్నావ్... ఈ ఐదేళ్లు ఎందుకు ఈ కార్యక్రమం పెట్టలేదు?అప్పుడు క్రీడాకారుల మీద ఈ ప్రేమ రాలేదా అప్పుడు నీ క్రీడామంత్రి సలహా నీకు ఇవ్వలేదా?ఏ మొహం పెట్టుకుని విశాఖ వస్తున్నారో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలి? వైసిపి అంటే యువజన శ్రామిక పార్టీ..మీ పార్టీలో మొదటి ఉన్నటువంటి యువజనలు..ఎన్నికల ముందు ఎందుకు నీకు గుర్తొచ్చారు? 120 కోట్లు ఉంటే ప్రజలకు చెత్త పన్నులు వెయ్యానక్కర్లేదు.ఈ 120 కోట్లు పెడితే ప్రతి మనిషికి ఈ నెల కరెంటు బిల్లు వంద రూపాయలు తగ్గించవచ్చుఈ 120 కోట్లు ఉంటే రాష్ట్రంలో బస్సులన్నీ ఈరోజు ఉచితంగా నడపవచ్చు.ఈ 120 కోట్లు ఉంటే ఉత్తరాంధ్రలో ప్రాజెక్టులు అన్నీ కూడా నీళ్లు లీకేజీ లేకుండా మారామత్తులు చేయొచ్చు.ఈ 120 కోట్లు ఉంటే ఉత్తరాంధ్రలో ప్రతి పల్లెకు చక్కటి తారు రోడ్డు వేయొచ్చు.కానీ ఈ 120 కోట్లు పెట్టి క్రీడాకారుల పేరు చెప్పి వైసీపీ పార్టీ ఖజానా నింపుకుంటున్నారు.నిజంగా చెత్తశుద్ధి ఉంటే ఆడుదాం ఆంధ్ర కు అయిన ప్రతీ రూపాయి ఖర్చుని ప్రజలకు తెలియజేసి శ్వేతపత్రం విడుదల చేయాలి. అలాగే గతంలో అంతర్జాతీయ స్థాయిలో బహుమతులు తీసుకొచ్చిన క్రీడాకారులకి ప్రభుత్వం ప్రకటించిన నగదు బహుమతి అందించాలి.ఈ సమావేశంలో జనసేన ఉత్తరాంధ్రా ప్రాంతీయ సమన్వయకర్తలు నాగలక్ష్మీ చౌదరి, కిరణ్ ప్రసాద్, రూపా, బంటు రవి తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో డయిల్ యువం మేయర్‌కు 13, జగనన్నకు చెబుదాంకు 96 వినతులు



**-నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి**

విశాఖపట్నం, ఫిబ్రవరి-12, మేజర్‌న్యూస్: నిర్ణీత సమయం లో ప్రజలు పెట్టుకున్న అర్జీలను పరిష్కారించాలని జివిఎంసి అధికారులకు నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, జివిఎంసి అదనపు కమీషనర్ కె.ఎస్.విశ్వనాధన్ ఆదేశించారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యలయం లో జరిగిన "డయిల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" (స్పందన) కార్యక్రమములో పాల్గొని అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భముగా వారి ఇరువురు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "డయిల్ యువర్ మేయర్" కు 13, "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో 96 అర్జీలు స్వీకరించడమైనదని తెలిపారు, అందులో డయిల్ యువర్ మేయర్ కార్యక్రమములో ఇంజినీరింగు విభాగామునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 02, ప్రజారోగ్య విభాగమునకు 01, మొక్కల విభాగానికి 01, పిడి(యుసిడి) విభాగమునకు 04 మొత్తం 13 కాల్స్ వచ్చాయని తెలిపారు. అలాగే జగనన్నకు చెబుదాం కార్యక్రమములో రెండవ జోన్ కు 17, మూడువ జోన్ కు 17, నాల్గవ జోన్ కు 10, ఐదవ జోన్ కు 09, ఆరవ జోను కు 20, ఎనిమిదివ జోన్ కు 15, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 08 ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే పరిపాలనా విభాగానికి 01, రెవెన్యూ విభాగముకు 09, ప్రజారోగ్య విభాగమునకు 07, పట్టణ ప్రణాళిక విభాగమునకు 29, ఇంజినీరింగ్ విభాగమునకు 34, మొక్కల విభాగానికి 02, యుసిడి విభాగానికి 14 ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన మేయరు మాట్లాడుతూ సంబంధిత అధికారులు మూడు రోజుల్లో లేదా నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులు ఎన్ని పరిష్కరించినవి, లేనివీ అనే వివరాలతో తర్వాత వచ్చే వారం "డయిల్ యువర్ మేయర్", "జగనన్నకు చెబుదాం" కార్యక్రమములో తెలియపరచాలని అధికారులకు మేయరు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజినీరు రవి క్రిష్ణం రాజు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, అన్ని జోన్ల పర్యవేక్షక ఇంజినీర్లు, డిపిఓ చంద్రిక, ఇన్ చార్జి డిడిహెచ్ చక్రవర్తి, ఎసిపి శ్రీలక్ష్మి, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**- ఆర్ధిక వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ సోల్మన్ ఆరోక్యరాజ్ .**

విశాఖపట్నం, ఫిబ్రవరి-12, మేజర్‌న్యూస్: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయం, ఆలోచనలకు అనుగుణంగా ప్రతి పౌరుడూ, అధికారీ, ప్రజాప్రతినిధి, స్వచ్ఛంద సేవకులు అభివృద్ధి లక్ష్యాల దిశగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగస్వామ్యం కావాలని, అభివృద్ధి లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని ఆర్ధిక వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ సోల్మన్ ఆరోక్యరాజ్ పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత్ దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్ధిక ప్రయోజనాలు అందిస్తోందని పేర్కొన్నారు. విశాఖ వేదికగా సోమవారం ఆయన జివిఎంసి పరిధిలో జోన్-5 నందు 61వ వార్డులో మల్కాపురం నందు మరిడిమాంబ కళ్యాణ మండపం నందు వికసిత్ భారత్ సంకల్ప యాత్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన వివిధ పథకాల ఉద్దేశాలను, లక్ష్యాలను వివరించారు. 2047 నాటికి భారత దేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన తప్పక నిలుస్తుందని, ప్రపంచంలో 5వ ఆర్ధిక వ్యవస్థగా వున్న మన భారత దేశం రాబోయే కాలంలో 3వ ఆర్ధిక వ్యవస్థ గా అభివృద్ధి చెందుతుందన్నారు. రెండు కోట్ల మంది మహిళలకు లక్షాధికారులను చేయడమే సంకల్ప యాత్ర ధ్యేయమన్నారు. మహిళలు, యువత కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్నామన్నారు. కనీస అవసరాల కల్పన దిశగా ప్రతి ఒక్కరికి గృహాలను అందించి మౌలిక వసతులను కల్పించామన్నారు. ఇప్పటికే ఆయుష్మాన్ భారత్ యోజన, పీఎం ఆవాస్ యోజన, పీఎం పోషణ్ అభియాన్, దీనదయాల్ అంత్యోదయ యోజన, పీఎం ఉజ్వల్ యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన, పీఎం భారతీయ జన్ ఔషధి పరియోజన తదితర పథకాల ద్వారా ప్రజలకు సంక్షేమ, ఆర్ధిక ఫలాలు అందాయని ఆయన గుర్తు చేసారు. భారత్ దేశం ఆర్ధిక వ్యవస్థగా పెంపొందించడానికి పరిశ్రమలు, ఆదాయ మార్గాలు పెరగాలని ఆ దిశగా గత మూడు సంవత్సరాలుగా కేంద్ర బడ్జెట్ లో భారీగా కేటాయింపులు చేసి కొన్ని వేల, లక్షల కిలోమీటర్ల రోడ్లు, రైల్వే లైన్లు, పోర్టులు అభివృద్ధి కి కృషి జరుగుతుందన్నారు. ఇవన్నీ తెలియ పరచటం కోసమే గత రెండు మాసాల నుండి వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు విశాఖ నగరంలో జరుపుతున్నామన్నారు. ఆ దిశగా ప్రజలకు అందిస్తున్న 17 నుండి 20 రకాల ప్రయోజనాలు, సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ఈ అవగాహన కార్యక్రమాలు జరుపుతూ సంబధిత స్టాళ్లను ఏర్పాటు చేయడమైనదన్నారు. ఈ



స్టాళ్లలో పథకాలు పొందని అర్హులైన లబ్దిదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లయితే, ఇక్కడ విచ్చేసిన అధికారులు వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు పథకాలను, ప్రయోజనాలను కల్పించే దిశగా చర్యలు చేపడతారన్నారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వారి ప్రోత్సాహకాలను అందించే దిశగా భారత్ ప్రధాని నరేంద్ర మోదీ నిత్య సంకల్పంతో వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. అనంతరం కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి, లబ్దిదారులకు గ్యాస్ కనెక్షన్ లను, విద్యార్థులకు బహుమతులను అందించి కార్యక్రమానికి విచ్చేసిన వారితో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం బిజెపి స్టేట్ సెక్రటరీ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ వికసించిన భారత్ దేశం కోసం అభివృద్ధి దిశగా సంకల్పం తీసుకోవాలని, ఇప్పటికే 11 కోట్ల మందికి ఉజ్వల పథకం క్రింద 7 వేల రూపాయల విలువ చేసే ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించామన్నారు.అనంతరం జివిఎంసి అదనపు కమీషనర్ ఎస్.ఎస్.వర్మ మాట్లాడుతూ 2047 నాటికి అభివృద్ధి చెందినా దేశంగా సంకల్పమే వికసిత భారత్ యాత్రను ప్రధాన మంత్రి ప్రారంభించారన్నారు. విశాఖ నగరం లో 60 రోజుల నుండి ఈ సంకల్ప యాత్ర కార్యక్రమాలు పూర్తి చేశామన్నారు. సంకల్ప యాత్రలో కల్పిస్తున్న వివిధ పథకాలు సంబంధించి ఇక్కడ ఏర్పాటు చేసిన స్టాళ్లల్లో పేర్లను నమోదు చేసుకొని సంక్షేమ పథకాలను పొందాలని అన్నారు. ప్రజలందరి ఆరోగ్య పరిరక్షణకు విశాఖ నగరాన్ని పర్యావరణ హిత నగరంగా అభివృద్ధి చేసేందుకు ఎకో వైజాగ్ కార్యక్రమాన్ని సహకారం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ ఆర్.జి.వి.క్రిష్ణ, విశాఖపట్నం డిస్ట్రిక్ట్ మలేరియా అండ్ హెల్త్ ఆఫీసర్ డి.జగదీశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా రవాణాను ఉపయోగిద్దాం - నగర కాలుష్యాన్ని అరికడదాం

విశాఖపట్నం ఫిబ్రవరి 12:: వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను ఉపయోగించి విశాఖ నగరంలో కాలుష్యాన్ని అరికట్టేందుకు నగర ప్రజలు సహకరించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి జివిఎంసికి ప్రజా రవాణా అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో చేరుకొని అందరికీ స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు జివిఎంసి యంత్రాంగం వారంలో ఒకరోజు ప్రజా రవాణాలను ఉపయోగించే నిర్ణయం మేరకు జివిఎంసి ఉద్యోగులతో పాటు అందరము ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నామన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా నగరంలో పర్యావరణ పరిరక్షణకు కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనపరమైన చర్యలు చేపడుతుందన్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, కళాశాలల యాజమాన్యం, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణాను వ్యవస్థను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్య



నియంత్రణను పూర్తిగా నియంత్రించుటకు అందరూ సహకరించాలని మేయర్ విజ్ఞప్తి చేశారు

## వై.వి సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన : కెకె రాజు



అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్ :ఉతరాంధ్ర జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి ని రాజ్యసభ అభ్యర్థిగా ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన శుభసందర్భంగా తాడేపల్లిలో గల ఆయన నివాసంలో వై.వి సుబ్బారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు అనంతరం జరిగిన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రేమికులకు ఐదు ప్రేమ భాషలు

**సైకాలజిస్ట్ డాక్టర్ కృష్ణ**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్:** ప్రేమికులు తమ ప్రేమను కలకాలం నిలుపుకోవాలంటే ప్రేమ భాష తెలిసుండాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ కృష్ణ చెబుతున్నారు. ప్రతి ప్రేమకు ఓ భాష ఉంటుందని, భాగస్వామితో ఆ భాషలో సంభాషించుకోగలిగితే ఆ బంధం కలకాలం నిలిచే ఉంటుందని ఆయన తన లిలో చెప్పుకొచ్చారు. ముత్యాల్లాంటి మాటలు, అపురూప క్షణాలు, అందాల బహుమతి, బంగారు భాగస్వామ్యం, సొగసైన స్పర్శ వంటి ఐదు భాషల్లో ప్రేమను వ్యక్తీకరించొచ్చంటున్నారు. ప్రేమికుల దినోత్సవ నేపథ్యంలో ఆయనేమంటున్నారో చూద్దాం.

**ప్రేమ భాష తెలియాల్సిందే**

ఇంగ్లిష్‌పై పట్టుంటే మంచి ఉద్యోగం వస్తుందని, అలాగే ప్రేమ భాషపై పట్టుంటే వలపు జీవితం వరిస్తుందని కృష్ణ చెబుతున్నారు. కాలం గడిచే కొద్దీ బంధం బీటలు వారుతుందని, అందుకనే ప్రేమ భాష తెలిసుండాలన్నారు. భాగస్వామి ఏ భాష ఎక్కువగా ఇష్టపడుతున్నారో తెలుసుకుని ఆ భాషలో తమ ప్రేమను వ్యక్తీకరించాలంటున్నారు. ఆ పంచ ప్రాణాలే ముత్యాల లాంటి మాటలన్నారు.

**ముత్యాల్లాంటి మాటలు**

మనసునిండా ప్రేమిస్తే సరిపోదని, అప్పుడప్పుడు మాటల్ని కూడా కట్టెకొట్టేతెచ్చేలా ఉండాలని కృష్ణ చెబుతున్నారు. సందర్భాన్ని బట్టి ఓ గ్రీటింగ్ కార్డు, ఆఫీస్‌కెళ్లాకు ఏం చేస్తున్నావ్, నువ్వు గుర్తుకొస్తున్నావ్, క్యాంపులు వెళ్లేటప్పుడు తనకు కనిపించే విధంగా ఒక లవ్‌నోట్‌ను భాగస్వామి పంపించాలంటున్నారు.

**అపురూప క్షణాలు**

భాగస్వామికి మీరిచ్చే అతి పెద్ద బహుమతి మీ సమయమేనని కృష్ణ చెబుతున్నారు. వారానికోసారైనా ఏకాంత సంభాషణ, భాగస్వామి చెప్పేది శ్రద్ధగా వినడం, ఆ సమయంలో తనే ప్రపంచం అన్నట్టు ఉండడం, ప్రతిక్షణాన్ని భాగస్వాములు ఆస్వాదించడం చేయాలంటున్నారు.

**అందాల బహుమతి**

ప్రేమలో బహుమతులివ్వడం, పుచ్చుకోవడం రెండూ మధురానుభూతులేనని కృష్ణ చెబుతున్నారు. ఖరీదును బట్టి గిఫ్ట్ విలువుండదని, ఇచ్చిన సందర్భాన్ని బట్టి విలువొస్తుందన్నారు. నువ్వు నాకు ఎంతో ప్రత్యేకం అనే ఫీలింగ్ ఇచ్చేలా భాగస్వాములుండాలంటున్నారు.

**బంగారు భాగస్వామ్యం**

బంధంలోనే కాదు, వారి పనుల్లోనూ భాగస్వామ్యం వహిస్తే భాగస్వాముల ప్రేమ ఇద్దరికీ తెలుస్తుందని కృష్ణ చెబుతున్నారు. ఆడుతూ పాడుతూ ఇంటి పనుల్లో సాయం చేయడం వల్ల నీకు నేనున్నాననే భావన ఉంటుందని, చిన్న చిన్న పనులే పెద్ద పెద్ద ఫలితాలనిస్తాయన్నారు. ప్రత్యేక సందర్భాల్లో పని భారం ఉంటుంది కాబట్టి, వాటిని పంచుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

**సొగసైన స్పర్శ**

ప్రేమను వ్యక్తం చేయడంలో స్పర్శను మించిన సాధనం లేదని కృష్ణ చెబుతున్నారు. గుండెల్లో గంటలు మోగాలన్నా ఇలాంటి స్పర్శే పని చేస్తుందన్నారు. బీచ్‌కు వెళ్లేటప్పుడు చేతిలో చెయ్యేసి నడవడం, సాయంత్రం వేళ టీ తాగుతున్నప్పుడు ముందుకు పడే భాగస్వామి జుట్టును వెనక్కు తోయడం, కౌగిలింత, చిరుమందహాసం, ముద్దులాంటివి ఇద్దరి మధ్య మరింత ప్రేమను పెంచుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. థ్యాంక్యూలెన్నిసార్లి చెప్పినా భాగస్వాములిష్టపడతారని, సగటును రోజుకు 12సార్లు భాగస్వాములు కౌగిలింతలు కోరుకుంటారని, 20సెకెన్ల కౌగిలింత శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని ఆయన గుర్తు చేశారు.

## ఘనంగా రామమందిరం ప్రథమ వార్షికోత్సవం



గరుగుబిల్లి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో రామమందిరం ప్రథమ వార్షి కోత్సవమును సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ మందిరం ప్రథమ వార్షికోత్సవం సంద ర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధం గా శ్రీ సీతారాముల కళ్యాణము గ్రామ పురోహితులు సరిపల్లి రవిశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిం ది. రామమందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్న సమారాధన కార్యక్రమ మును నిర్వ హించారు. భక్తు లు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదమును స్వీకరిం చారు.

## రక్తహీనత నివారణ దిశగా చర్యలు చేపట్టాలి జిల్లా మలేరియా అధికారిడాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడి.



గరుగుబిల్లి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్: రక్తహీనతను నివారిం చే దిశగా చర్యలు చేపట్టాలని పార్వతీపురం మన్యం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు అన్నారు. మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను సోమవారం డాక్టర్ జగన్మోహనరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ వైద్య సేవలు వినియోగించు కుంటు న్న వారి వివరాలు రికార్డులో పరిశీలించి వారి ఆరోగ్య సమ స్యలు,అందజేసిన చికిత్సను అడిగి తెలుసుకున్నారు. చికి త్సల నిమిత్తం వచ్చేవారు తెలియజేసిన ఆరోగ్య సమస్య లను రికార్డులో స్పష్టంగా నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా గుర్తించిన దీర్ఘకాలిక రోగులను పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా ఎక్కువగా రక్తహీనత పై దృష్టి సారించాలని గర్భిణీలకు, బాలింతలు,చిన్నారులు, కిశోర బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం తక్కువగా గుర్తించిన వారికి నిర్దేశించిన చికిత్స అందజేస్తూ రక్తశాతం వృద్ధి చెందే వరకు పర్యవేక్షణ చేయాలని డాక్టర్ జగన్మోహనరావు స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు,సిబ్బంది తో సమన్వయం చేసుకోవాల న్నారు. అదేవిధంగా అవసర మైన వారికి సికిల్ సెల్ ఎనీమి యా నిర్ధారణ పరీక్షలు జరపాల న్నారు. హీమోగ్లోబిన్ శాతం తరచుగా తక్కువగా ఉంటున్న మహిళకు శిబిరంలో జరిపిన సికిల్ సెల్ టెస్ట్ ను ఆయన స్వయంగా పరిశీలించారు. 104 వాహనంలో మందులు,వైద్య పరికరాలు తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో మంచా నికి పరిమితమైన వృద్ధురాలి గృహ సందర్శన చేసి ఆరోగ్య పరిశీలన చేశారు. ఆరోగ్యశ్రీ పరిధిలో జరగిన చికిత్సా వివరాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కెసాగర్ వర్మ, హెల్త్ విజిటర్ చింతాడ ఉదయకుమారి, వైద్య సిబ్బంది మౌనిక,ఈశ్వరి,104 సిబ్బంది దుర్గాప్రసాద్, రవి, ఆశా కార్య కర్తలు తదితరులు ఉన్నారు.

## శంఖారావం సభకు ఏర్పాట్లు పూర్తి



గరుగుబిల్లి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్: కురుపాం నియోజక వర్గం పరిధిలోని ఎర్రన్నగుడి జంక్షన్ వద్ద మంగళవారం జరిగే శంఖారావం సభకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు సోమవారం కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తోయక జగదీశ్వరి, మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు, తెలుగు దేశం పార్టీ నాయకులు గులి పల్లి సుదర్శనరావు, ఎం పురు షోత్తంనాయుడు, అంబటి తవిటి నాయుడు,(రాంబాబు) దొంకాడ రామకృష్ణ,కోట భరత్ కుమార్, బొచ్చ జగదీష్, తదితరులు పరిశీలించారు. అలాగే జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ శంఖారావ%శీ% సభకు నాయకులు, కార్యకర్త లు అధిక సంఖ్యలో హాజరై విజయవంతంకు కృషి చేయా లని కోరారు.

## రాష్ట్రాన్ని కాపాడాలంటే టీడీపీ జనసేన ప్రభుత్వం ఏర్పడాలి



విజయనగరం కలెక్టరేట్ ఫిబ్రవరి 12(మేజర్ న్యూస్):బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం విజయనగరం పట్టణం 30వ డివిజన్ ధర్మపురి లోనియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రాన్ని కాపాడాలంటే తెలుగుదేశం – జనసేన ప్రభుత్వం ఏర్పడాలని, అందుకు ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ్ పూసపాటి అదితి గజపతి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగు తుందన్నారు. పాదయాత్రలో హామీలు ఇచ్చి మడమ తిప్పిన జగన్ ,పెన్షన్లు పెంచుకుంటూ పోతామని చెప్పి లక్షలాది పెన్షన్లను తొలగించి వారికి అన్యాయం చేసారని విమర్శించారు. దీనికితోడు నిత్యావసర సరుకుల ధరలు, విద్యుత్ చార్జీలు, పెట్రోల్, గ్యాస్ చార్జీలు వంటివి విపరీతంగా పెంచడమే కాకుండా చివరకు చెత్తపై కూడా పన్ను వేసి పేదవారి నడ్డి విరిచిన ప్రభుత్వమిది అని విమర్శించారు. అందుకే ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండే తెలుగుదేశం పార్టీ ని గెలిపించి నారా చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రసాదుల లక్ష్మీ వర ప్రసాద్, ఆల్తి బంగారు బాబు, గేదెల అదిబాబు తదితరులు పాల్గొన్నారు

# రక్తహీనత నివారణకు అడుగులు

### వైద్యఆరోగ్యశాఖ,ఐసీడీఎస్ అధికారులతో సమీక్ష



గరుగుబిల్లి, ఫిబ్రవరి12, మేజర్ న్యూస్: రక్తహీనత సమస్యను నివారించేందుకు అధికార యంత్రాంగం అడుగులు వేస్తోం ది. ఈమేరకు పక్కా ప్రణాళికతో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ,సమన్వ యం చేస్తున్నారు జిల్లాకలెక్టర్ నిశాంత్ కుమా ర్. ఇప్పటికే పలుమార్లు సమావేశాలు నిర్వహించి రక్తహీనతకు కారణాలను కనుగొని వాటిని అధిగమించే%శీ%దుకు శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఇప్పటికే ఆదేశించారు. ఈనేప ధ్యంలో మండల స్థాయిలో మండల స్థాయి అధికారులతో పాటు వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారు లుతో మండల పరిషత్ అభివృద్ధి అధికారి పైల సూర్య నారాయణ ఇటీవల ప్రత్యేక సమావేశ%శీ%ను నిర్వహించారు. శాఖల మధ్య సమన్వయంతో రక్తహీనత నివారణను అధిగమించేందుకు చర్యలు చేపడు తున్నామన్నారు. గ్రామాల్లో ఎప్పటి కప్పుడు రక్తహీనత నివారణపై అవగా హన కార్యక్రమాలు నిర్వహిస్తూ గర్భిణీలు, బాలింతలు, పిల్లల కు,అంగ న్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార మును అందజేస్తు న్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారమును గర్భిణీలు, బాలింతలు విధిగా తీసుకు నేలా చర్యలు చేపట్టడం జరుగు తుందని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని గొట్టాపు సుగుణకు మారి వెల్లడించారు. రక్తహీనతను అధిగమించుటకు గ్రామా ల్లో అంగన్వాడివర్కర్లు, వైద్య సిబ్బంది అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రక్తహీనత సమ స్యను అధిగమించేందుకు మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని ప్రభుత్వం కూడా ఇందు కు ఇతోధికంగా సహకరిస్తూ పోషణ్ అభియాన్ క్రింద పోషకాహారాన్ని అంది స్తుందని వివరించారు. పోషకాహారాలు క్రింద సూచించిన అంశాల్లో లభ్యం అవుతుందని చెప్పారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్ సప్లి మెంట్లను అందించడం తోపా టు ఆకు కూరలు,తోట కూర, పాల కూర, మునగ ఆకు కూర, దానిమ్మ, బెల్లంతో చేసే వంటకాలు, మాం సం, చేపలు వంటి ఐరన్ అధి కంగా ఉండే ఆహార లభ్యతను ఆహారంలో పెంచాలన్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు,బాలింత లకు,అదనపు పోషణ నిమిత్తం నెలకు బెల్లం (500 గ్రాములు)వేరుశెనగ పలుకుల చెక్కి (250 గ్రాములు)ఎండు ఖర్జూరం (250 గ్రాములు) జొన్న,సజ్జ పిండి 1 కిలో రాగి పిండి 1కిలో అటుకుళ్ళు1 కిలో ప్రతీరోజు 1 గుడ్డు,200ఎంఎల్ పాలు గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. గర్భిణీలు,బాలింత లకు ఇంటికే పౌష్టికాహారమును అంద జేయడం జరుగుతుందని పి ఓ సుగుణ కుమారి పేర్కొ న్నారు. రక్తహీనతపై అవగహన పెంపొం దించుకోవడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా హిమో గ్లోబిన్ మెరుగు పడుతుంద న్నారు.

# జగనన్నకు చెపుదాంకు 201 వినతులు

### నిబంధనల మేరకు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు

### జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరంబ్యూరో, ఫిబ్రవరి 12,మేజర్న్యూస్: జగనన్నకు చెబుదాంలో వివిధ సమస్యలపై ప్రభుత్వ శాఖలకు ప్రజల నుంచి అందిన వినతుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఆయా ప్రభుత్వ శాఖలు తమకు సంబంధించి ఆన్‌లైన్‌లో పంపిన వినతులను పరిశీలించి వాటిపై స్పందించాలన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో నిర్వహించిన వినతుల స్వీకరణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డి.ఆర్.ఓ. ఎస్.డి.అనిత, ల కె.ఆర్.ఆర్.సి. డిప్యూటీ కలెక్టర్ సుమబాల , డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, మెప్మ పి.డి సుధాకర్ రావు తో కలసి జిల్లా కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 201 వినతులు అందాయి. రెవిన్యూ శాఖ సమస్యలపై 144 , డి.ఆర్.డి.ఏ. కు సంబంధించి 06, గ్రామ వార్డు సచివాలయాల శాఖకు 11, , జిల్లా పంచాయతీ విభాగానికి 15, గృహనిర్మాణ శాఖకు 05, జిల్లా ఆసుపత్రులకు సంబంధించి 03, ఏ.పి.విద్యుత్ పంపిణీ సంస్థకు సంబంధించి 03 వినతులు, మున్సిపల్ శాఖకు 12 చొప్పున వినతులు అందాయి.

నిబంధనల మేరకు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు :

ఎన్నికల విధులనుండి ఎవరిని మినహాయించాలో ఎన్నికల విభాగం వారు నిర్ణయిస్తారని, వాస్తవ పరిస్థితుల్ని మాత్రమే మినహాయింపులకు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్పందన అనంతరం అధికారులతో మాట్లాడుతూ చాలామంది అధికారులు ఎన్నికల విధుల నుండి మినహాయింపులు కోరడం జరిగిందని, అయితే రెగ్యులర్ గా విధులకు హాజరవుతున్న వారిని వారి వాస్తవ పరిస్థితి ఆధారంగా మినహాయించడం జరుగుతుందని తెలిపారు. బాలింతలను 3 నెలల వరకు , వికలాంగులకు 75 శాతం పైబడిన వారికీ మినహాయించడం జరుగుతుందని తెలిపారు. రిటైర్మెంట్ కు 3 నెలల తర్వాత వారికీ మినహాయింపు ఉండదని, జూన్ 30 లోపల రిటైర్ అయ్యే వారికే ఎన్నికల విధులనుండి మినహాయిస్తామని తెలిపారు. వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను నియామకం చేయుటకు మార్చ్ 31 లోపల నోటిఫికేషన్ జారీ చేయవలసి ఉందని, ఈ నెలాఖరు లోపల అన్ని శాఖల లో ఉన్న ఖాళీల వివరాలను తెలియజేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

# స్పందన ఫిర్యాదుదారులకు తక్షణ న్యాయం

### - విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్




విజయనగరం క్రైమ్ ఫిబ్రవరి 12(మేజర్ న్యూస్):విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు"స్పందన" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం. దీపిక గారి ఆదేశాలతో అదనపు ఎస్పీ శ్రీమతి అస్మా ఫర్హీన్ గారుఫిబ్రవరి 12, సోమవారం నాడు నిర్వహించారు. ప్రజల నుండి అదనపు ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలనుతెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో ఫోనులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చట్ట పరిధిలోచర్యలు చేపట్టి, న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. "స్పందన" కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీగారు 41ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు."స్పందన"లో స్వీకరించిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, విచారణ చేపట్టి, 7 దినాల్లో ఫిర్యాదుదారులసమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికలను జిల్లా పోలీసుకార్యాలయానికి పంపాలని అధికారులను అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజయనగరండిఎస్పీ ఆర్.గోవిందరావు, డిసిఆర్బీ సిఐ జె. మురళి, ఎస్బీ సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఈ. నర్సింహమూర్తి, టాస్క్ ఫోర్సుసిఐ కే. అశోక్ కుమార్, ఎస్ఐ ప్రభావతి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.విజయనగరం

# డ్రైవర్ల సంక్షేమానికి కృషి చేస్తాను

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి

విజయనగరం టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ భవనంలో సమావేశ మందిరాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి ఈరోజు ప్రారంభించారు. స్థానిక ఎత్తు బ్రిడ్జి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన సామాజిక భవనాన్ని ప్రారంభించి డ్రైవర్ల సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి ప్రభుత్వ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సమావేశ భవనాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్ల అసోసియేషన్ సభ్యులు సమావేశాలు, సమాలోచనలు జరుపుకునేందుకు వీలుగా సామాజిక భవనాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. సామాజిక భవనానికి అవసరమైన బోరును నగరపాలక సంస్థ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అసోసియేషన్ బలోపేతానికి సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సమావేశ మందిరం ఉపయుక్తంగా ఉండగలదని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సమావేశాల నిర్వహణకు వేదికగా నిలవనున్నదని అన్నారు. ఏ మంచి పని తలపెట్టినా అందుకు తగ్గ సహాయ సహకారాలు తాము అందిస్తున్నామని తెలిపారు. జిల్లా అభివృద్ధి కోసం మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తాము ఎంతగానో కృషి చేస్తున్న విషయాన్ని అందరూ గ్రహించాలన్నారు. స్థానిక శాసనసభ్యునిగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్నానన్నారు. పదవీ విరమణ పొందిన ప్రభుత్వ డ్రైవర్లకు ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తోడ్పాటు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈవో రాజకుమార్, ప్రభుత్వ డ్రైవర్ల అసోసియేషన్ ప్రతినిధులు అప్పలనాయుడు, మధుసూదన రావు, ఎస్ రాజేశ్వరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## ఈనెల 16న జరిగే పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయండి

### - ఏఐటీయూసీ పిలుపు



అనకాపల్లి, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఏఐటియుసి పిలుపునిచ్చింది. స్థానిక సిపిఐ కోడిగంటి గోవిందరావు భవన్లో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ వై.ఎన్ .భద్రం అధ్యక్షతన సోమవారం జరిగిన స్థాయి సమావేశంలో సిపిఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, ఏఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జీ.ఎస్.జె. అచ్యుతరావు లు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. రైతులను, వారి భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికి మూడు నల్ల చట్టాలు తీసుకురాగా రైతులు సంవత్సరానికి పైగా ఢిల్లీ నడిబొడ్డులో ఆందోళన చేసి ఆ చట్టాలను రద్దు చేయించుకున్నారన్నారు. కాగా పోరాడి ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్నా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్ కుదించి కార్మిక హక్కులు కాల రాయాడానికి కేంద్రం వడిగట్టిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారన్నారు. మహిళల పై, మైనార్టీల పై దాడులు పెరిగిపోయాయి అన్నారు. కులం పేరుతో, మతం పేరుతో మనుషుల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టి చోద్యం చూస్తుందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని గద్దిగించేదాకా పోరు సాగించాలని కార్మిక సంఘ నేతలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గోడపత్రిక విడుదల చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కే. సత్యాంజనేయ, పెంటకోట. సత్యనారాయణ, జి ఏసుదాసు, కే లక్ష్మణ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పి.ఎన్ ప్రసాద్, శరగడం సుబ్రహ్మణ్యం, నేస్తాలు, పరదేశి, మూర్తి, శ్రీరామదాసు అబ్బులు, తాకాసి వెంకటేశ్వరరావు, వాసు, అప్పలరాజు, నూకరాజు తదితరులు పాల్గొన్నారు

## హుదూద్ తుఫాన్ బాధితుల ఇల్లు వారికే ఇవ్వాలి



విజయనగరం టౌన్, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:2014లో హుదూద్ తుఫాన్ కారణంగా ఇల్లును కోల్పోయిన బాధితులకు కేటాయించిన ఇళ్లను ఇప్పటివరకూ 2024 వచ్చి సుమారు 10 సంవత్సరాలు గడుస్తున్నా లబ్ధిదారులకు నేటికీ ఇవ్వకపోవడం గత ప్రభుత్వం అలాగే ప్రస్తుత ప్రభుత్వల నిర్లక్ష్యంతో చేసిన తప్పిదమే అని ప్రభుత్వ అధికారులతో ప్రణాళికాబద్ధంగా పనిచేయించక పోవడం కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన హుదూద్ ఇళ్ల శిధిలావస్థకు చేరుకుంటున్నా అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వలేక పోవడం చాలా బాధాకరం అని విజయనగరం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ అన్నారు. ఏదైతే భారత ప్రధాని వికసిత భారతమే లక్ష్యంగా నా భారతదేశంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండాలని దృఢ సంకల్పంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇళ్లను ఇచ్చినప్పటికీ ఆంధ్రప్రదేశ్లో మాత్రం వికసిత భారత్ లక్ష్యాన్ని నీరుగార్చే విధంగా ఈ రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలు పనిచేస్తున్నాయని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించటంలో అన్యాయం చేస్తోందని, ఆవిధంగానే మన విజయనగరంలో పేదలకు ఇల్లు ఇప్పటికీ లబ్ధిదారులకు ఇవ్వలేక పోయాయనీ, ఇది పూర్తిగా ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుదూద్ తుఫాన్ బాధితులతో పాటు %దీభీ రాజ% మోర్చా కార్యదర్శి సోము మహేష్, రిక్కా పైడిరాజు, జమ్ము రాంబాబు మున్నగు బీజేపీ సేవకులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో రసాయనిక ఎరువులు కన్నా.. జీవామృతం మిన్న....!



మెలియాపుట్టి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:మెలియాపుట్టి మండలంలో కోసమల గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సిబ్బంది జయలక్ష్మి ఆధర్యంలో మొక్కజొన్నకు ఎదుగుదలకై ద్రవ జీవామృతం సిరిపురం లక్ష్మీనారాయణ అనే రైతుతో 200 లీటర్ల తయారు చేయించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంలో రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా జీవామృతాన్ని వినియోగించి నాణ్యమైన అధిక దిగుబడి పొందవచ్చు అని అన్నారు. జవామృతం లో ఎక్కువ మోతాదులో బయోగ్యాస్ సహజ కార్బన్, నైట్రోజన్, ఫాస్పరస్, కాల్షియం, లాంటివి మొక్కకు కావలసిన ఎన్నో పోషకాలు ఉంటాయి. నేల కూడా సారవంతం అవుతుంది. ఇంకా నేలలోని సూక్ష్మజీవులు ఎక్కువ మోతాదులో పెరుగుతాయి. జీవామృతాన్ని ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగా తయారు చేయవచ్చు జీవామృతం రెండు రకాల్లో తయారు చేసుకోవచ్చు. ఆవు పేడ, ఆవు మూత్రం, పప్పుల పొడి బెల్లం తో చేసే జీవామృతాన్ని ద్రవ్య జీవామృతం అంటారు దీన్ని 15 రోజులకు ఒకసారి తయారు చేసుకొని వాడుకోవచ్చు అని రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు మరియు ఐసిఆర్పి హైమావతి, జి.ధర్మరాజు పాల్గొన్నారు

## రైతులకు న్యాయం చేయాలి



మెలియాపుట్టి ఫిబ్రవరి 12 మేజర్ న్యూస్:మండలంలోని మారేడు కోట గ్రామంలో ఇనాం భూముల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని రైతుల కోరారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారును కలిసి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్పందనలో వారు వినతి పత్రం అందజేశారు. నందిగాం ధనుంజయ మాట్లాడుతూ తమకు రెండు ఎకరాల 15 సెంట్లు ఉండగా, 1402 ఎకరాలు ఇనామి భూమి ఉన్నట్లు రెవెన్యూ రికార్డులో నమోదయిందని తెలిపారు. ఇప్పిలి రామకృష్ణకు ఎకరా 50 సెంట్లు ఉండగా 1900 ఎకరాలు ఉన్నట్లు, తరిమి వజ్రంకు 50 సెంట్లు ఉండగా 2000 ఎకరాలు ఇనామి భూములు ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో నమోదు అయిందన్నారు తమ సాగులో లేని భూములు ఉన్నట్లు చూపించి ప్రభుత్వ పథకాలు అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తమకు ప్రభుత్వ పథకాలు అందేలా త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి పెద్దింటి శ్రీనివాసరావు, మజ్జి పోలినాయుడు, ఇప్పిలి రామకృష్ణ, వజ్రం పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఈఈఎంటీ 2024లో జస్వంత్‌కు రాష్ట్ర స్థాయి మూడో ర్యాంకు




**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, మేజర్ న్యూస్:** ఈఈఎంటీ 2024, ఆన్‌లైన్ ఈఈ మెరిట్ టెస్ట్‌లో విశాఖకు చెందిన అల్లు జస్వంత్ కుమార్ రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించాడు. మల్కాపురం లోని జీవీఎంసీ ఎంసీహెచ్ స్కూల్‌లో చదువుతున్న జస్వంత్‌ను ఈ సందర్భంగా ఈఈఎంటీ విశాఖ జిల్లా వలంటీర్ ఎర్ర చరణ్‌కుమార్‌తో పాటు డీఈవో ఎల్.చం ద్రకళ తదితరులు అభినందించా రు. ఎడ్యుకేషనల్ ఇపిఫనీ అనే స్వచ్ఛంద సంస్థ వర్ విజన్, యువర్ ఫ్యూచర్ అంటూ నిర్వహించిన కార్యక్రమంలో 2024కు చెందిన వలంటీర్లంతా జస్వంత్ భవిష్యత్తు లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పదోతరగతిలో ప్రతిభ కనబర్చుతున్న మరికొంతమంది విద్యార్థులకు వీరంతా ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రాథమిక విద్య రాష్ట్ర కమిషనర్ ఎస్. సురేష్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకుంటారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంఇఓ పాఠశాల తనిఖీ



రేగిడి, జనవరి 12, మేజర్‌న్యూస్: మండలం లోని బుడితిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఓ ప్రసాదరావు సోమవారం తనిఖీ చేశారు.ప్రతి తరగతిగదికి వెళ్ళి విద్యార్ధులను తెలుగు, ఇంగ్లీష్, గణితం, సైన్స్ సామర్ధ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి తో కథా కార్డు చదివించారు.ప్రతి సబ్జెక్టు యొక్క వర్క్ బుక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సాధన పత్రాలు చేయించాలని చిన్న చిన్న తప్పులున్నా సరిదిద్దాలని తెలియజేశారు.మధ్యాహ్న భోజనం నాణ్యత పాటించాలని సూచించారు. విద్యార్ధులు మరుగుదొడ్లు వాడినప్పుడు పరిశుభ్రత సూచించారు. విద్యార్ధుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటు సూచించారు.

# టీడీపీలో చేరిన మాకవరపాలెం మాజీ సర్పంచ్



మాకవరపాలెం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మాజీ సర్పంచ్, వైసిపి నాయకులు ఇనపసప్పల మాణిక్యం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సమక్షంలో పార్టీలో చేరగా పార్టీ కండువా వేసి విజయ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాణిక్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలన అధ్వాన్నంగా ఉందని, అందుకే తాను పార్టీ మార్చినట్లు పేర్కొన్నారు.

# ఏజెన్సీ పనసుకు గిరాకి

- ఇతర రాష్ట్రాలకు ఎగుమతి
- పనస బిర్యాని, పనస పోకోడికి డిమాండ్



సీతంపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ఒకప్పుడు పనసు కాయలకును గిరిజనులు వ్యాపారులు అడిగిన రేటుకు ఇచ్చే దౌర్భాగ్యస్థితిలో ఉండే వారు. ఐయితే మధ్య వర్తు లు స్థానిక గిరిజనులనే చే కొని ఇతర రాష్ట్రాలుకు తరించేవారు. రాను పనసుకు ఇతర రాష్ట్రాల్లో మంచి డిమాండ్ ఉందని తెలుసుకొని నేరుగా వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారు. గుజరాత్, బీహార్, పాట్నా, భరంపూర్, పూరి తదితర ప్రాంతాల్లో సీతంపేట ఏజెన్సీ పనస కాయలు ఎగుమతి చేస్తున్నారు. ఇప్పటికే 10,15లోడ్లు పనస ఎగుమతి జరిగిందని గొట్టిపల్లి గిరిజనులు చెప్పారు. ప్రతి సోమవారం సీతంపేట వారపు సంత జరుగుంది. ఈ సంత రోజు వ్యాపారులు వస్తుంటారు. ముందరోజు గిరిజనులు సీతంపేట వారపు సంత ప్రాంతానికి పనస కాయలు తరలిస్తారు. కిలో ప్రస్తుతం 23రూపాయలు కు ఇస్తున్నామని, గత రెండు వారాలు కిలో 26రూపాయలు ఉండేదని గొట్టిపల్లి గిరిజనులు పనస కాయలు లోడ్ చేస్తుండగా తెలిపారు. అయ్యారాష్ట్రాల్లో పనస బిర్యాని, పనస పోకోడి, పనస వడియాలు, పనస ఫ్రై కర్రీ వంటి అనేకరకాలు వంటలు చేస్తున్నారు అని, ఇతర రాష్ట్రాల్లో పనస కిలో 50రూపాయలుపై బడి ధర పాలకుతుందని, సీతంపేట ఏజెన్సీ పనసకు మంచి గిరాకీ ఉంది.

# ఆకట్టుకున్న చెంచమ్మ తల్లి ఘటాల ఊరేగింపు



రావికమతం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మండలంలో గర్ణికం బాలా చెంచమ్మ తల్లి వార్షిక మహోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన ఊరేగింపు గ్రామస్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఉత్తరాంధ్ర వాసులు ఆరాధ్య దైవము, అత్యంత నమ్మకం విశ్వాసము కలిగిన దేవత బాల చెంచమ్మ ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా సోమవారం గ్రామానికి చెందిన మహిళలు ఘటాలతో అమ్మవారి ఆలయం వరకు భారీ ఊరేగింపుతో తరలి వెళ్లారు.

## శంఖారావం కార్యక్రమం

# విజయవంతం చేయాలి

రేగిడి, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ఈ నెల 15వ తేదీన రాజాం లో జరగనున్న శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావులు కోరారు.మాజీ మంత్రి రాజాం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ సూచనలమేరకు సోమవారం ఉంగరాడ మెట్ట వద్ద గల అమరావతి తోటలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న శంఖారావం కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షులు కిమిడి అశోక్ కుమార్, మాజీ డిసిసిబి ఉపాధ్యక్షులు దూబ ధర్మారావు, మండల తెలుగు యువత అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, రాష్ట్ర తూర్పు కాపు సంఘం డైరెక్టర్ కర్నేన మహేశ్వర రావు, నాయకులు గేదెల బాలమురళి, పాలూరి రామినాయుడు, గురాన రమేష్, గిరడ సింహాచలం, బాలి రామినాయుడు, తునివాడ ధనుంజయ్, మజ్జి దాలినాయుడు, రాధాకృష్ణ, అచ్చుతరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు పక్కా రహదారులు లక్ష్యం

పార్వతీపురం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: గిరిజన గ్రామాలకు పక్కా రహదారులు లక్ష్యంగా పని చేస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్న దొర తెలిపారు. పాచిపెంట మండలం వేటగానివలస నుండి తంగ్లాం వరకు గల రహదారి నిర్మాణానికి శంఖుస్థాపన, వేటగానివలస నుండి శతాబి మీదుగా అరకు రహదారి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్య మంత్రి పీడిక రాజన్న దొర సోమవారం పాల్గొన్నారు. ఈ రహదారులను రూ.22 కోట్లతో నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో పర్యటించి సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. గిరిజన గ్రామాలను బాహ్య ప్రపంచంతో అనుసంధానించుటకు రహదారుల ఆవశ్యకత ఉందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో రహదారులు, కమ్యూనికేషన్ వ్యవస్థ ఉండటం మూలంగా ప్రజలు ప్రయోజనం పొందగలరని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతాల పట్ల ముఖ్యమంత్రికి ప్రత్యేక దృష్టి ఉందన్నారు. ముఖ్య మంత్రికి గిరిజనుల పట్ల ఎంతో అభిమానం అన్నారు. గిరిజనుల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం దిశగా పనిచేస్తూ ప్రతీ ఒక్కరూ చదవాలని అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన., ఇళ్ల లబ్ధిదారులకు వడ్డీ రాయితీ, తదితర పథకాలు అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మారు మూల ప్రాంతాలకు సైతం రహదారి సౌకర్యం కల్పించాలని కృషి చేస్తున్నామని తెలిపారు. గిరిజనులు



సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ప్రగతి పథంలో నడవాలని పిలుపునిచ్చారు. జిల్లా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి డా ఎం వి ఆర్ కృష్ణా జి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో రహదారుల నిర్మాణంకు ఉప ముఖ్యమంత్రి శాయశక్తులా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాచిపెంట మండలం ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బందున్ జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా అధ్యక్షులు రమణారావు పిలుపు

సీతంపేట, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16న జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ లో కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జేఏసీ ఉమ్మడిగా పిలుపునిచ్చాయి.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు సీతంపేట మండలం అధ్యక్ష కార్యదర్శులు ఎస్ సురేష్ ఎం కాంతారావు మాట్లాడుతూ. దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను అవలంబిస్తుందని మోడీ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం జరుగుతుందని బిజెపి అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన దాని ఎజెండాలో పేర్కొన్న ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు హామీలుగానే ఉన్నాయని నిరుద్యోగం దేశంలో 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని శ్రామికుల నిజ వేతనాలు 20% తగ్గిపోయాయని ప్రపంచంలోనే 125 దేశాల్లో ఆకలిలో భారత్ 11వ స్థానంలో ఉందని హ్యాపీనెస్ ఇండెక్స్ ప్రకారం సంతోష జీవన సూచి 2023 ప్రకారం 108 దేశాల్లో భారత్ 160 స్థానంలో ఉందని నరేంద్ర మోడీ కార్పొరేట్ విధానాల వలన ఒక శాతంగా ఉన్న బడా కార్పొరేట్ల ఆదాయం 30 శాతంగా వృద్ధి చెందింది అంటే పేదల డబ్బంతా ధనికుల చేతుల్లోకి వెళ్లే విధానాలను బిజెపి నాయకత్వంలో కేంద్ర




ప్రభుత్వం అవలంబించిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ఉద్యోగులకు తీసుకెళ్లి బిజెపి అవలంబిస్తున్న కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ రానున్న ఎన్నికల్లో ఈ విధానాలను రేకించి సమస్త కార్మిక వర్గం పోరాటంలోకి వచ్చేందుకు జరుగుతున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

# పైడితల్లమ్మ విగ్రహ ప్రతిష్ట ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

- జొన్నాడ పైడితల్లి యాత్రపై కూడా సిబ్బందితో సమీక్ష
- ఎమ్మెల్యే బొడ్డుకొండను ఆశీర్వదించిన రామతీర్థం దేవస్థానం వేద పండితులు

పూసపాటిరేగ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలపై ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రత్యేక దృష్టిని సారించారు. డెంకాడ మండలం జొన్నాడ పైడితల్లమ్మ ఆలయానికి చెందిన సిబ్బంది మోపాడలో ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి ఈనెల 19 నుంచి మూడు రోజులు పాటు పైడితల్ల జాతరకు రావలసిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. విజయనగరంలో అనుకొని ఉన్న ఈ పైడితల్లి జాతరకు అధిక స్థాయిలో భక్తజనం జాతరకు వచ్చే అవకాశం ఉన్నందున పక్కా ఏర్పాట్లు చేయాలంటూ, అలాగే భక్తులకు కావలసిన సదుపాయాలను కల్పించాలని ఈ సందర్భంగా సిబ్బందికి దిశ నిర్దేశం చేశారు. నెల్లిమర్ల మండలం రామతీర్థం దేవస్థానం కు చెందిన సహాయక కమిషనర్ ఇజ్రోతు అప్పలనాయుడు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా వేద పండితులతో కలిసి ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆయన స్వగృహంలో కలిశారు. ఆలయాల అభివృద్ధిపై ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ అప్పల



నాయుడుతో చర్చించారు. అనంతరం భోగాపురం మండలం పోలిపల్లి పైడితల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఈ నెల 14న జరగనున్నడంతో వాటి ఏర్పాట్లపై ఎమ్మెల్యే అప్పలనాయుడు స్వయంగా వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి కూడా పాల్గొన్నారు.

# ఎన్నాళ్లైనా ఇంతేనా.. ఈ కథ మారదా?

## జగనన్నకు చెబుదాం స్పందనలో మళ్ళీ ఫిర్యాదుల వెల్లువ

తెర్లాం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: ప్రతి సోమవారం జరిగే జగనన్నకు చెబుదాం (స్పందన ) కార్యక్రమంలో సమస్యలు పెరుగుతున్నాయే తప్ప పరిష్కారం కాలేదని ఎన్నాళ్లై నా ఇంతేనా. .? ఈ కథ మారదా ..?అంటూ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జగన్ అన్నకు చెబుదాం లో వినతి పత్రాల వెల్లవ లా రా సాగాయి. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ బి మధుసూదనరావు ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెర్లాం గ్రామానికి చెందిన ఎస్.కొండలరావు 306-1 సర్వేలో 4-52 నందు గల కృష్ణంనాయుడు చెరువు దురాక్రమానికి గురైనదని, దానిలో నిర్మిస్తున్న సింగపూర్ సిటీ బొండపల్లి మండలానికి చెందిన కాంట్రాక్టర్ రమణ చెరువు గర్భంలో ఈతకొలను నిర్మిస్తున్నారని గతంలో తహసీల్దార్ కి గతంలో పిర్యాదుచేయగా రికార్డుల ప్రాప్తికి సర్వే రాళ్లు వేయడం జరిగింది. అయితే , వాటిని తొలగించి మరల సదరు చెరువు గర్భంలో నీటి నిల్వ ఉంచుటకు టాంక్ కట్టియున్నారని తెలియ చేస్తూ, సదరు అర్జీని పరిశీలించి చెరువు ఆయకట్టు దారులకు న్యాయం చేయాలని కోరడం జరిగిందన్నారు. గత రెండుసార్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తున్న అధికారులు చీమకుట్టినట్లయినా వారికి లేనట్టు కానరానున్నట్టు మాకు అర్థమవుతుందని స్థానిక ఫిర్యాదుదారులు ఎస్ కొండలరావు బుచ్చిందోర ఎన్ వెంకటేశ్వరరావు ఎన్ వెంకట్ నాయుడు పలువురు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ఆ పనులను నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని. లేదంటే తా ము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వస్తుందని వారు ఎంపీడీవో అని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధుసూదన్ రావు మాట్లాడుతూ నూతనంగా బాధ్యత




లు స్వీకరించానని తన దృష్టికి వచ్చిన సమస్య సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన సూచించారు, అలాగే మండల పరిధిలోని ఎస్. బూర్జవలస గ్రామానికి చెందిన బొత్స అప్పల స్వామి నాయుడు ఇది వరకు జరిగిన రీ సర్వే లో తమ సర్వే నెంబర్ లో గల సర్వే నెం.67, 589 ఖాతా నెం లు మిస్సింగ్ అయినందున సరిచేసి కొత్త పాస్ పుస్తకం ఇప్పించాలని ఆర్జీ అర్జీ ఇచ్చారు. ఇచ్చిన అర్జీని సంబంధిత అధికారులకు పరిష్కార నిమిత్తం సిఫార్సు చేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు మండల విద్యాశాఖ అధికారి జే త్రినాధరావు సంబంధిత శాఖ అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

# చీకటి జీవోలుతో రైతులను మోసం చేస్తారా



మాడుగుల, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మాడుగుల నియోజకవర్గంలో పెద్దేరు రిజర్వేయరు ఎడమ కాలువ పనులు అదుణికరణ కొరకు 84,4 కోట్లు రూపా యలతో అభివృద్ధి చేస్తామని 9,50 కోట్లతో కుడి కాలువ 4 ఎల్ఏ ద్వారా ఎల్. గంగవరం ఓంద్రువీది, ఎల్.కృష్ణపురం, గదబవీది పాత గవరవరం, కాకంకోట, కోండ్లపాడు గ్రామాలకు అసంపూర్తిగా నిలిచిపోయి కాలువ పనులు పూర్తిచేసి సాగునీరు అందిస్తామని చీకటి జీవోలు తీసుకొచ్చి రైతులను మోసం చేస్తారా అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి.వెంకన్న హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశ్యారు. పెద్దెలు ఎడమ కాలువ పనులు అభివృద్ధికి 84,4 కోట్లుతో అభివృద్ధి చేస్తామని ఉపముఖ్యమంత్రి బూడిముత్యాలు సమక్షంలో గత ఏడాది మార్చిన జివో నెంబరు 120 తీసుకు వచ్చారని, నేటికీ పది నెలలుగా ఎందుకు పనులు ప్రారంభించలేదని వెంకన్న ప్రశ్నించారు సకాలంలో పనులు జరిగి ఉంటే ఈ సంవత్సరం వర్షాలు సక్రమంగా లేనందున మేయిన్ కెనాల్ ద్వారా రీపర్ చేసి, రావికమతం మండలంలోని 16 గ్రామాలకు గాను 4,110,12 ఎకారాలకు సాగునీరు అంది ఉండేది, అలా చేయక పోవడం వలన పంట పొలాలు బీడు బారి పోయాయని తెలిపారు. వీటితో అసంపూర్తిగా నిలిచిపో యిన కాలువ ద్వారా గిరిజనులకు సాగు నీరు అందక పోవడంతో రెండు వేలు ఎకారాలకు నష్టం జరిగిందని తెలిపారు,పది నేలలు క్రితం విడుదల చేసిన చీకటి జీవోలకు కాంట్రాక్టర్లు ఎవరు ముందుకు రావడం లేదని కుంటు షాకులు చెప్పి రైతులను మోషం చేసారని ఇది అత్యంత దుర్మా ర్గమైన చర్యని దుయ్య బట్టారు. ఇది ఒక్కటే కాదని రైవాడ రైతులకు ఎత్తిపో తల పథకం ద్వారా సాగు నీరు అంది స్తామని నమ్మబలికి మోసం చేసారని దీని వలన రైవాడ చిన సోంపురం పేద సోంపురం పేద లుకు వందలాది ఎకా రాలు పోలాలు ఎండి పోయాయని ఇటువంటి మోస పూరిత మైన ప్రకట నులు వలన రైతు లు తగిన గణపాఠం చెబుతారని తెలిపారు. మాడుగుల నియోజకవర్గం లో రైవాడ ఇసుక గెడ్డ పాలగెడ్డ గోర్రిగెడ్డ తారక రామా పెద్దేరు మరి ఎన్నో ప్రాజెక్టులు ఉన్న మంత్రిగారి నిర్లక్ష్యంతో ఎటు వంటి అభివృద్ధి చెందకుండా ఉండి పోయా యని తెలిపారు ఈ ప్రాజెక్టులకు ఈప్రభుత్వం హయాంలో ఒక్కరూపా యి కూ డా ఖర్చు చేయ లేదన్నారు.వంటి రైవాడ రిజ ర్వాయర్‌ను పూర్తిగా నాశనం చేసారని తెలిపారు. మంత్రి బూడిముత్యాలు నాయుడు జిల్లా కలెక్టర్ సమక్షంలో 220 కోట్లుతో హైడ్రాలిక్ గేట్లుతో రైవాడ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరా లేదన్నారు.

# మహిళా సాధికారితే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

## నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్




గొలుగొండ, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మహిళా సాధికారితే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. సోమవారం గొలుగొండ నాల్గో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా అభ్యున్నతి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అందుకే మహిళల పేరు మీదనే పథకాలు అందిస్తున్నారన్నారు. గొలుగొండ మండలంలో 1022 డ్వాక్రా సంఘాలకు రూ.28.74 కోట్లను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి మణికుమారి, వైస్ ఎంపిపిలు జక్కు నాగమణి, సుర్ల ఆదినారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, గొలుగొండ సర్పంచ్ కసిపిల్లి బుజ్జి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# బోర్ వెల్ పనులను ప్రారంభించిన ఎంపిపి



మాకవరపాలెం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండలం పాపయ్యపాలెం, రామరాయుడుపాలెం గ్రామాల్లో బోర్ వెల్ పనులను సోమవారం ఎంపిపి రుత్తల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రజల నీటి కష్టాలు తీర్చాలనే ఉద్దేశ్యంతో ఈ పనులను ప్రారంభించామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుత్తల నాయుడు, సత్తిబాబు, శ్రీను పాల్గొన్నారు.

# సంతూర్ అశ్వమేధ కాంటెస్ట్‌లో పాల్గొన్న వ్యాపారులు



రావికమతం, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: సంతూర్ కంపెనీ సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన అశ్వమేధ పేరుతో నిర్వహించిన కాంటెస్ట్ లో వ్యాపారులు విరివిగా పాల్గొన్నారు. కంపెనీకి చెందిన కారులో వివిధ రకాల సంతూర్ సబ్బులు గుట్టలుగా పోశారు. వీటి సంఖ్య ను దగ్గరగా లిఖితపూర్వకంగా తెలిపిన వారికి కారును బహుమతిగా ఇస్తామని కంపెనీ ప్రతినిధి ప్రకటించారు. దీంతో ఈ కాంటెస్ట్ లో పాల్గొనేందుకు వ్యాపారులు క్యూ కట్టారు. వారం రోజులు పాటు ఉత్తరాంధ్రలో వివిధ గ్రామాలు, పట్టణాల్లో సంతూర్ సబ్బులతో కూడిన ఈ కారును ప్రదర్శనగా ఉంచుతామని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ఉత్తరాంధ్ర పరిధిలోపాల్గొన్న వ్యాపారులలో కారులో ఉన్న సబ్బులు సంఖ్యకు దగ్గరగా తెలిపిన వారికి ఈ కారును బహుమతిగా ఇస్తామని ప్రకటించారు.

## వీఆర్‌ఏలకు రావలసిన

# బకాయిలు వెంటనే చెల్లించాలి

## ప్రభుత్వాన్ని జిల్లా వీ అర్ ఏ ల సంఘం అధ్యక్షులు డిమాండ్




వంగర, ఫిబ్రవరి 12, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వీ ఆర్ ఏ లకు రావలసిన ఒక్కొక్కరికి రావలసిన రూ.1.20 లక్షల రూపాయలు వంతున బకాయిలు మొత్తం రూ.14.49 కోట్లరూ పాయలు వెంట నే చెల్లించాలని జిల్లా వీ అర్ ఏ ల సంఘ అధ్యక్షులు యజ్జల అప్పల స్వామి డిమాండ్ చేశారు.సోమవారం నాడు వంగర తహ శీల్దార్ కార్యాలయం వీఆర్ ఏ లు ధర్నా చేపట్టారు.ఈ ధర్నాలో ప్రభుత్వంపై తమకు చేస్తున్న అన్యాయాలపై మండిపడుతూ పలు నినాదాలు చేశారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యజ్జల అప్పలస్వామి ప్రసం గించారు. రాష్ట్రంలో 20 వేలమంది వీ అర్ ఏలకు 2018నుండి రావలసిన బకాయిలు ఈ 14.49 కోట్ల రూపాయలు వరకూ చెల్లించా లని డిమాండ్ చేశారు. వీఆర్వోలు ఒక్కొక్కరికి రూ. 1.20 లక్షలు చెల్లించవలసి ఉంద ని వీటిని వెంటనే ఈప్రభుత్వం చెల్లించకపోతే ఈ నెల 18,19,20 లలో విజయవాడ అలంకార చౌక్ లో మహాధర్నా రాష్ట్రం మొత్తం పైన20 వేల మంది వీఆర్ ఏ లు పాల్గొని ధర్నాకు సిద్ధంగా ఉన్నారన్నారు.2018 లో వీఆర్ ఏ లకు నెలకు జీతం రూ. 12 వేలు ఇస్తామని,నూటికి నూరుశాతం ప్రమోషన్‌లు కల్పిస్తామని, నామినీ వీఆర్‌ఏలను నియమిస్తా మని హామీ ఇచ్చి, ఆ హామీలను ఇంత వరకూ నెరవేర్చ లేదని మండి పడ్డారు.దీంతో దళిత,బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని అవేదన వ్యక్తం చేశారు.గతంలో ఏ ప్రభుత్వ హయాంలో వీఆర్‌ఏ ల వద్ద నుండి రికవరీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కు తుందని వీఆర్‌ఏలు మండిపడ్డారు. ఎన్నికల ముందు చెప్పిందొకటి, చేసిందేమీ లేదని అవేదన వ్యక్తం చేశా రు.ఈ కార్యక్రమం లో వీఆర్ ఏలు పి. రమేష్,కే.గణపతి, పి.జనార్ధన రావు, డి .పైడితల్లి,కే.రమ ణమ్మ,పి.రామారావు, కొప్పర లక్ష్మి, లలిత, రాము తదితర మండలంలో గల వీ అర్ ఏలు తదితరు లు ఈ ధర్నాలో పాల్గొన్నారు.